జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 176 | హైదరాబాద్, ఏప్రిల్ 18 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



CREDITS: PTI

## మోడీతో కేసీఆర్ యుద్ధం..

# కలిసి వచ్చే వారే లేరా..?

ఇప్పటివరకు దేశ ప్రధానులుగా పని చేసిన వారిలో ఎవరికి దక్కనంత అడ్వాంటేజ్ లు నరేంద్ర మోడీకే దక్కాయని చెప్పాలి. నాన్ స్టాప్ గా ఎనిమిదేళ్లుగా అధికారాన్ని చెలాయిస్తున్నా.. పలు కీలక అంశాల విషయంలో మోడీ పాలనపై ప్రజల్లో గుర్రు ఉన్నప్పటికీ.. ఆయనకు ప్రత్యామ్నాయం ఎవరూ లేని విచిత్రమైన పరిస్థితి ఇప్పుడుచోటు చేసుకుంది. పెట్రోల్.. డీజిల్ ధరల మంటతో పాటు.. నిత్యవసర వస్తువులు ఎప్పుడూ లేనంత భారీగా పెరిగిపోవటం.. నిరుద్యోగంతో పాటు మోడీ హయంలో ఆర్థిక తిరోగమనంపై పెద్ద ఎత్తున విమర్శలు.. ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ ఆయనపై ప్రజల్లో పెరగాల్సినంత వ్యతిరేకత పెరగటం లేదన్న వాదన వినిపిస్తోంది. ఇదిలా ఉంటే.. మోడీని తీవ్రంగా వ్యతిరేకించే ముఖ్యమంత్రుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకరు. నిజానికి ప్రధాని మోడీపై యుద్ధం చేస్తున్నట్లుగా కేసీఆర్ ఇటీవల కాలంలో పేర్కొనటం తెలిసిందే. అందుకు తగ్గట్లే.. వరిని కొనని మోడీ సర్కారుపై వార్ డిక్లేర్ చేసిన ఆయన.. దేశ రాజధానిలో నిరసనను చేపట్టారు. మరేం అయ్యిందో కానీ.. హైదరాబాద్ కు తిరిగి వచ్చిన ఆయన.. రైతుల నుంచి వరిని తామే కొనుగోలు చేస్తామని ప్రకటించారే కానీ.. మోడీ సర్కారు మెడలు వంచుతామనే మాటను మాత్రం చేతల్లో చూపించలేకపోయారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. ఇటీవల కాలంలో దేశంలో చోటు చేసుకుంటున్న దారుణ పరిస్థితులపై తాజాగా గళం విప్పాయి 13 విపక్ష పార్టీలు. వారంతా కలిసి ఉమ్మడిగా ఒక లేఖను దేశ ప్రజలకు రాశారు. అందులో ప్రధాని మోడీపై విమర్శల వర్షం కురిపించారు. నిద్ర లేచింది మొదలు నరేంద్ర మోడీ దారుణ పాలనపై గళం విప్పుతానని.. దేశంలో రాజకీయ పార్టీలను ఏకం చేస్తానని.. వ్యతిరేకుల కూటమిని నిర్మిస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పే కేసీఆర్..తాజాగా మోడీకి వ్యతిరేకంగా విపక్షాలు రాసిన లేఖలో కేసీఆర్ పేరు లేకపోవటం దేనికి నిదర్శనం? అన్నది ప్రశ్న. సాధారణంగా ఎవరిమీదనైనా యుద్ధం ప్రకటించినప్పుడు.. వారి వ్యతిరేకులతో జత కలవటం.. వారి వ్యతిరేక కూటమిని ఒక్కటి చేయటం లాంటివి చేస్తారు.కానీ.. మోడీ వ్యతిరేకులతో సీఎం కేసీఆర్ జత కట్టకపోవటం ఒక ఎత్తు అయితే.. అలా జత కట్టిన టీంలోకి కేసీఆర్ కు చోటు లభించకపోవటం ఏమిటన్నది ప్రశ్న.ఇదంతా చూస్తే.. మోడీతో యుద్ధం చేస్తానని చెప్పే కేసీఆర్.. ఆ క్లిష్టమైన.. కష్టసాధ్యమైన పనిని సోలోగా చేస్తారన్న విషయం తాజా పరిణామంతో స్పష్టమైందని చెప్పాలి. మందిగా చేయలేని పనిని సోలోగా కేసీఆర్ చేస్తారా? అన్నది అసలు ప్రశ్న. దీనికి సీఎం కేసీఆర్ ఎప్పుడు బదులిస్తారో

# పరువు హత్య కలకలం!



**యాదాద్రి జిల్లాలో పరువు హత్య కలకలం చోటుచేసుకుంది. అదృశ్యమైన మాజీ హెూంగార్డు రామకృష్ణ మృతదేహం లభ్యమైంది. గత రెండ్రోజుల క్రితం రామకృష్ణ కనిపించకుండా పోయినట్లు అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలోనే రామకృష్ణ మృతదేహాన్ని పోలీసులు సిద్దిపేట వద్ద గుర్తించారు. రామకృష్ణ మామనే కిడ్నాప్ చేసి హత్య చేయించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.**


యాదాద్రి:యాదాద్రి భువనగిరి జిల్లాలో పరువు హత్య చోటుచేసుకుంది. సూర్యాపేటలో చోటుచేసుకున్న ప్రణయ్-అమృత ఉదంతాన్ని ఈ ఘటన తలపిస్తోంది. అదృశ్యమైన మాజీ హెూంగార్డు రామకృష్ణ మృతదేహం లభ్యమైంది. గత రెండ్రోజుల క్రితం రామకృష్ణ కనిపించకుండా పోయినట్లు అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలోనే రామకృష్ణ మృతదేహాన్ని పోలీసులు సిద్దిపేట వద్ద గుర్తించారు. రామకృష్ణ మామనే కిడ్నాప్ చేసి హత్య చేయించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. రామకృష్ణను కావాలనే కిడ్నాప్ చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. ఎంతో తెలివిగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిమిత్తం రామకృష్ణను బయటకు తీసుకెళ్లి మట్టుబెట్టినట్లు సమాచారం.

వివరాల్లోకి వెళ్తే.. వలిగొండ మండలంలోని లింగరాజు పల్లికి చెందిన రామకృష్ణ గౌడ్ ఓ మాజీ హెూంగార్డ్. ఇతను హెూంగార్డుగా పని చేసే సమయంలో యాదగిరిగుట్టకు చెందిన భార్గవి అనే యువతిని 2020 ఆగస్టు 16వ తేదీన ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొన్ని రోజుల పాటు లింగరాజు పల్లిలో ఈ దంపతులు జీవనం కొనసాగించారు. అనంతరం భార్గవి గర్భవతి కావడంతో భువనగిరి పట్టణంలో నివాసముంటున్నారు. 6 నెలల కిందే వీరికి ఒక పాప కూడా జన్మించింది. అయితే రామకృష్ణ గౌడ్ తుర్కపల్లిలో గుప్త నిధుల తవ్వకాల కేసులో సస్పెండ్ అయ్యాడు. దీంతో రామకృష్ణ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఈ నెల 15న బయటికి వెళ్లిన రామకృష్ణ గౌడ్ ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురి అయిన అతని భార్య భార్గవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే రామకృష్ణ మృతదేహాన్ని పోలీసులు సిద్దిపేట వద్ద గుర్తించారు. రామకృష్ణ మామనే కిడ్నాప్ చేసి హత్య చేయించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

# నేడు స్పేస్‌టెక్ పాలసీ ఆవిష్కరణ

### ఆవిష్కరించనున్న మంత్రి కేటీఆర్

### దేశంలో మెటావర్స్‌ను వినియోగిస్తున్న తొలి రాష్ట్ర ప్రభుత్వం మనదే




హైదరాబాద్ , ఏప్రిల్ 16 : ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఎంతో ముందంజలో ఉన్నది. ఎమర్జింగ్ టెక్నాలజీలకు దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనంత ప్రాధాన్యాన్ని ఇస్తున్నది. దీని కోసం తెలంగాణ ఐటీ శాఖ ఆధ్వర్యంలోని ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్ ప్రత్యేకంగా పనిచేస్తున్నది. టెక్నాలజీ పరంగా ప్రపంచంలో వస్తున్న మార్పులను రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేసి, ప్రజలకు అత్యంత మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నది. ఇప్పుడు యావత్ ప్రపంచం 'హాట్ టాపిక్'గా మాట్లాడుకొంటున్న మెటావర్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తెలంగాణ స్పేస్‌టెక్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆవిష్కరించేందుకు దేశంలోనే తొలిసారి మెటావర్స్‌ను వేదికగా ఉపయోగించుకోనున్నది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నేడు ఈ పాలసీని ఆవిష్కరించనున్నారు.

**ఎమర్జింగ్ టెక్నాలజీల్లో కీలకం**

రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన ఎమర్జింగ్ టెక్నాలజీల్లో స్పేస్‌టెక్ కీలకమైంది. ఇప్పటికే పలు ప్రైవేటు సంస్థలు, స్టార్టప్ కంపెనీలు ఈ రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. టీహబ్‌లోని స్టార్టప్‌లు సైతం స్పేస్ టెక్నాలజీ ఆవిష్కరణలతో రాకెట్ ప్రయోగాల్లో తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పరంగా ఈ రంగానికి మరింత ప్రాధాన్యమిచ్చేందుకు రాష్ట్ర ఐటీ శాఖ తెలంగాణ స్పేస్‌టెక్ పాలసీని రూపొందించింది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తర్వాత తెలంగాణ సాధిస్తున్న అభివృద్ధిలో మంత్రి కేటీఆర్ తనదైన ముద్ర వేశారు. ఎమర్జింగ్ టెక్నాలజీల్లో ఒకటైన కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను ఉపయోగించుకొనేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. తాజాగా మరో ఎమర్జింగ్ టెక్నాలజీ అయిన స్పేస్ టెక్ కోసం ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేయనున్నారు. ఈ పాలసీని ప్రకటించేందుకు మెటావర్స్ టెక్నాలజీని వేదికగా ఎంచుకొన్నారు.

**దేశంలో తొలిసారిగా..**

ప్రభుత్వం అధికారికంగా ఒక పాలసీని విడుదల చేయాలంటే ప్రత్యేకంగా ఉన్నత స్థాయిలో సమావేశాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రభుత్వ అధికారులు, మీడియా సహా ఎంతో మంది పాల్గొనే ఇలాంటి సమావేశాలను నిర్వహించాలంటే భారీ స్థాయిలో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది.

## సంతోష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం



కామారెడ్డి: కామారెడ్డిలో ఆత్మహత్య చేసుకున్న సంతోష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు ఎమ్మెల్యే రఘునందన్ రావు. మెదక్ జిల్లా రామాయంపేటలో సంతోష్ కుటుంబాన్ని రఘునందన్ పరామర్శించారు. సంతోష్ కేసు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. సంతోష్ ఆత్మహత్యకు జిల్లా ఎస్పీ బాధ్యత వహించాలన్నారు .ఈ కేసులో న్యాయం జరగాలంటే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలన్నారు.

## ఆప్ ఎంపీకి లీగల్ నోటీసులు




ఢిల్లీ: బీజేపీ గూండాల పార్టీ , భారత్‌కీ జాహిల్ పార్టీ అని విమర్శించిన ఆప్ నేత రాఘవ్ చద్దాపై ఆ పార్టీ నేతలు ఫైర్ అవుతున్నారు. అంతేకాకుండా బీజేపీ యువమోర్చా పంజాబ్ ఉపాధ్యక్షుడు అశోక్ సరీన్ ఆదివారం లిఖితపూర్వకంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ లీగల్ నోటీసు పంపారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని 'గూండాల'పార్టీగా 'భారత్ కీ జాహిల్ పార్టీ'గా రాజ్యసభ సభ్యుడు, ఢిల్లీ జల్ బోర్డు వైస్ చైర్మన్ అయిన రాఘవ్ చద్దా విమర్శించి (మిగతా 6లో..)

# ఆర్థిక వృద్ధిపై డిస్కస్ చేద్దాం

## యూకే పీఎం బోరిస్ ట్వీట్



యుకె: యుకె ప్రధాని బోరిస్ జాన్సన్ ఏప్రిల్ 21, 22 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు ఈ వారం నేను భారత్‌లో పర్యటించబోతున్నాను" అని ఆయన ఒక ట్వీట్‌లో తెలిపారు. నిరంకుశ రాజ్యాల నుండి మన శాంతి, శ్రేయస్సుకు మేము బెదిరింపులను ఎదుర్కొంటున్నందున, ప్రజాస్వామ్యయుతంగా.. స్నేహితులు కలిసి ఉండటం చాలా అవసరం" అని బోరిస్ జాన్సన్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. యూకే పిఎం భారతదేశాన్ని ఒక ప్రధాన ఆర్థిక శక్తిగా, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అభివర్ణించారు. బ్రిటన్‌కు భారత్ అత్యంత విలువైన వ్యూహాత్మక భాగస్వామి ఇండియానే అని ఆయన అన్నారు.బోరిస్ జాన్సన్ భారత పర్యటనలో ప్రధాన దృష్టి ఉద్యోగాల కల్పన, ఆర్థిక వృద్ధిపైనే ఉంటుంది. "నా భారత పర్యటన మన రెండు దేశాల ప్రజలకు ఉద్యోగాల కల్పన, ఆర్థిక వృద్ధి నుండి ఇంధన భద్రత.. రక్షణ వరకు నిజంగా ముఖ్యమైన విషయాలను అందిస్తుంది" అని తన ట్వీట్?లో తెలిపారు. బ్రెగ్జిట్ అనంతర వ్యూహంలో భాగంగా బ్రిటన్ నమ్మె చేయాలని భావిస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చల పురోగతికి కూడా ముందుకు రానున్నట్టు చెప్పుకొచ్చాడు. (మిగతా 3లో..)



## మంత్రి జోగి రమేష్ సామినేని ఉదయభాను ఆత్మీయ కలయిక



జగ్గయ్యపేట ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవ ల చోట్సు చేసుకున్న మంత్రివర్గ మార్పులలో ఉమ్మడి కృష్ణా జిల్లాకు మంత్రిగాజోగి రమేష్ కుఅవకాశం ద క్కింది అయితే జోగి రమేష్ కు రాజకీయ పరిచయం చేసింది సలహాలు సూచనలు ఇచ్చింది సామినేని ఉ దయభాను కాబట్టి గురువుని మర్చిపోకుండ్డా మంత్రి మంత్రి స్థానంలో ఉన్నప్పటికీఉదయభానుని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సామినేని దంపతులు వద్ద ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సంద ర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూనేను ఇంతటి వా డ ని అవటానికి కారణం నా రాజకీయ గురువు సా మి నేని ఉదయభానని అయన అడుగుజాడల్లో న డు స్తానని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో నగదు బదిలీ విధానాన్ని ప్రవేశపెడతాం




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 17: గుడివాడ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆర్సిపి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈనెల 25వ తేదీ నుండి ప్రజా పంపిణీ వ్యవస్థలో నగదు బదిలీ విధానాన్ని ప్రవేశపెడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఆక్షేపణీయమని, ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో గ్యాస్ సబ్సిడీను నేరుగా ఇవ్వకుండా నగదు బదిలీ ద్వారా ఖాతాలో వేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, కాలక్రమేణా నగదు బదిలీకి మంగళం పాడి ప్రజల జేబుకు చిల్లు పెట్టిందని ఆర్ సి పి రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నగదు బదిలీ విధానాన్ని ఉ పసంహరించుకోవడమే కాక, కేరళ రాష్ట్రం మాదిరి 14 రకాల నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం చేస్తున్న రెడ్ వాలంటీర్లు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 17:గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామంలో ఆదివారం రెడ్ వాలంటీర్లు శ్రమదానం చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి లంబాడి వాగు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను తొలగించారు. మురుగు నీరు పోయేందుకు వీలుగా మార్గం ఏర్పాటు చేశారు. చెత్తాచెదారం ఏరి పారవేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సుందరయ్య రెడ్ వాలంటీర్ల కమిటీ నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో పరిష్కారం కాకుండా ఉన్న సమస్యల పరిష్కారానికి రెడ్ వాలంటీర్లు శ్రమదానం ద్వారా పరిష్కారం చూపుతున్నారని పేర్కొన్నారు. గత మూడు నెలలుగా గన్నవరం, బుద్ధవరం, కొత్తగూడెం, చిక్కవరం పంచాయతీలలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానికులు కూడా పాల్గొని శ్రమ దానం చేయడం విశేషమని తెలిపారు. ముస్తాబాద్ గ్రామంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు కళ్ళ వెంకటేశ్వరరావు, కళ్ళం రాంబాబు, సీతారామరాజు, కళ్ళం కోటయ్య, కైలే ఏసుదాసు, సొర గాని సాంబశివరావు పాల్గొన్నారు.

## అనుసరణీయం క్రీస్తు మార్గం



నరసాపురం, ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 3 వ వార్డు కృపానివాస్ ప్రార్థనా మందిరంలో క్రీస్తు పునరుద్ధరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా సీనియర్ నేత కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపములు చేసిన వారిని కూడా యేసుక్రీస్తు క్షమించి అక్కున చేర్చుకుని వారి పాపములను శుద్ధి చేశారని క్రీస్తు మార్గం అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు కొప్పాడ రవీంద్రనాథ్, రాయుడు శ్రీరాములు, కోరాడ పాపారావు, పొన్నమండ మురళి, ఏనుగుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంటుగా రత్నశ్రీ




గుంటూరు : పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో సామాజిక స్వచ్ఛంద సంస్థలోని ఆశయాలైన బిసి సీఎం కావాలని, మహిళలకు అన్నింటిలో 50% వాటా ఉండాలని, రిజర్వేషన్ స్థానంలో జనాభా ప్రాతిపదికన రిప్రజంటేషన్ కావాలని, 5 లక్షల జనాభా ఉన్న ప్రతికులం నుండి అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలని, SC,ST,Muslim, క్రిష్టియన్, బుద్దిస్టలకు ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గాలు రావాలి కుల రహిత సమాజాన్ని సమర్థిస్తూ సమతాకులం ప్రతిపాదనల పట్ల ఆకర్షితులైన...చెల్లి రత్నశ్రీ ని ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్గా పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె. శివభాగ్యారావు నియమించారు. రత్నశ్రీ గుంటూరు,నర్సరావుపేట పార్లమెంట్స్ పరధిలో 7 కులాలతో గానీ అంతకుమించిన కులాలతో పార్లమెంట్ కమిటీలు ఏర్పాటు చేస్తానని..తర్వాత 7 కులాలతో గానీ అంతకుమించిన కులాలతో అసెంబ్లీ కమిటీలు ఏర్పాటు చేస్తానని... 7 కులాలతో మండల కమిటీలను ఏర్పాటు చేస్తానని.... మండల కమిటీ వారి చేత ఎంపీపీ, జెడ్పీటీసీ,ఎంపీటీసీలను నామినేట్ చేయిస్తానని... 38




అనుబంధ విభాగాలను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా పార్స్ ఏపీ స్టేట్ ఇంచార్జ్, సిడబ్ల్యూసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మీ శుభాకాంక్షలు తెలిపారు. పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె. శివభాగ్యారావు బహుజన్గారు అభినందనలు తెలియజేశారు. ఈసమావేశానికి స్టేట్ కో ఆర్డినేటర్ K.Ravi Kumar అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో స్టేట్ కో ఆర్డినేటర్ నమ్మి.అప్పారావు ,పార్స్ ట్రెజరర్ గురజాల.శ్రీనివాసరావు ,, స్టేట్ ఉపాధ్యక్షులు పిల్లి రాజు, నరసరావుపేట పార్లమెంట్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కాశిమాల .విజయకుమార్,రత్నశ్రీ,స్టాలిన్,గోన మరియమ్మ,నాగబాబు,చెవుల.కోటేశ్వరరావు, దెబోరా,మరియు జిల్లా, అసెంబ్లీ,మండల కమిటీల నాయకులు పాల్గొన్నారు....

## 'మీలో ఎవరు లెజెండ్ బహుజన్" కార్యక్రమానికి రూ.2,000/- స్పాన్సర్ షిప్ ప్రకటించిన పార్స్ ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ రత్నశ్రీ



తాడికొండ 17 ఏప్రిల్ (ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనుల చరిత్రలు భావితరాలకు తెలియజేసే ఉద్దేశ్యంతో మాస్టర్ కీ (అంబేద్కర్) టివి ఛానల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ప్రశ్న మాది లక్ష మీది" అనే కార్యక్రమానికి పార్స్ ఏపీ ఏపీ వైస్ ప్రెసిడెంట్ రత్నశ్రీ రూ.2,000/- స్పాన్సర్ షిప్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ బహుజనులందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.

## ఆర్థిక వృద్ధిపై డిస్కస్ చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

బోరిస్ జాన్సన్ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం.. అతను మరియు ప్రధాని నరేంద్ర మోడీ ఏప్రిల్ 22 న ఢిల్లీలో చర్చలు జరపనున్నారు. గత సంవత్సరం కరోనావైరస్ మహమ్మారి కారణంగా బోరిస్ జాన్సన్ భారతదేశానికి రావాల్సిన పర్యటన రద్దు చేయవలసి వచ్చింది. గత మేలో రెండు దేశాలు బ్రిటన్లో 530 మిలియన్ పౌండ్ల కంటే ఎక్కువ భారతీయ పెట్టుబడితో కూడిన భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. జాన్సన్ అత్యాధునిక శాస్త్రం, ఆరోగ్యం, సాంకేతికతపై మరింత పెద్ద పెట్టుబడి.. కొత్త సహకారాన్ని ప్రకటించాలని భావిస్తున్నట్లు డౌనింగ్ స్ట్రీట్ తెలిపింది.

## భగవద్గీత పఠనంతో జీవిత పరమార్థం తెలుస్తుంది: ఊటుకూరి వెంకట్రావు

- వాసవీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గీతార్థం పై ప్రసంగం



చీరాల, ఏప్రియల్ 17, ప్రజాపాలన : భగవద్గీత పఠనంతో, జీవిత పరమార్థం జీవన విధానం తెలుస్తాయని, వాసవీ(రేణుకా దేవి)స్కూల్ అధినేత, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగీకులు ఊటుకూరి వెంకట్రావు అన్నారు. చీరాల వాసవీ రిటైర్డ్ మరియు సర్వీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం, ఆదివారం అవోపా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో గీతార్థం పై ఊటుకూరి వెంకట్రావు ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తూ...భగవద్గీత చదవడం వలన, మానవుడు ఏవిధంగా జీవించాలో తెలుస్తుందని, భగవద్గీత వలన మానసిక స్థిరత్వం, ఇంద్రియ నిగ్రహం కలుగుతుందని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు వెంకటరావుని సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గ్రంధి కుమారస్వామి, కార్యదర్శి పోలిశెట్టి శ్యామ్ సుందరరావు, కోడూరి ఏకాంబరేశ్వరబాబు, వంకా ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిష్కల్మషంగా ఉంటే క్లైయింటుకు మన పట్ల సదాభిప్రాయం కలుగుతుంది: న్యాయవాది పి. వి. రమణారెడ్డి



వినుకొండ ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :వృత్తి పట్ల నిజాయితీ, అంకిత భావం కలిగివున్నట్లయితే వృత్తి లో రాణించగలుగుతారని స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన న్యాయవాది పి. వి. రమణారెడ్డి న్యాయవాద కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిలో నిష్కల్మషంగా ఉంటే క్లైయింటుకు మన పట్ల సదాభిప్రాయం కలుగుతుందాన్నారు. ఎవరైతే క్లైయింట్ ఎప్పుడూ అందుబాటులో వుంటారో వారు వృత్తిలో ఖచ్చితంగా రాణి స్తారని అన్నారు. సమాజంలో న్యాయవాది కీలమైన వ్యక్తి, తన వృత్తిలో గౌరవం కాపాడుకోగలిగిన న్యాయవాది సమాజంలో పొందగలుగుతాడన్నారు. వృత్తి లోకి క్రొత్తగా వస్తున్న న్యాయవాదులు మెళకువలు తెలుసుకుని అభివృద్ధి పథంలో నడవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు సామ్రాజ్యం, న్యాయవాదులు జి. పున్నారెడ్డి,వెంకిరెడ్డి, సీ కె రెడ్డి, రామకోటేశ్వరావు, సైదారావు, సుందర్ రెడ్డి, జ్ఞానేశ్వరావు, మహేష్ రెడ్డి, గౌసేమొహిద్దీన్ ఖాన్, పాల్గొన్నారు.

## కళ్యాణ వేంకటేశ్వరునికి వెండి కిరీటం బహూకరణ





రాజమహేంద్రవరం : ప్రజాపాలనప్రతినిధి:స్థానిక శ్రీ వేంకటేశ్వరా ఆనం కళాకేంద్రం ఆవరణలో వేంచేసి యున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి రాజమహేంద్రవరం తాడితోట కర్రి సూరారెడ్డి క్లాత్ కాంప్లెక్స్ (సి-1) జగన్ ఫ్యాబ్రిక్స్ అధినేత (వస్త్రవ్యాపారి) గుద్దంటి జగన్నాధం(జగన్), దుర్గాదేవి దంపతుల సౌజన్యంతో స్వామివారికి కేజీ ముప్పావు వెండితో తయారు చేయించిన వెండి కిరీటాన్ని ఆలయ వ్యవస్థాపకులు రౌతు సూర్యప్రకాశరావు చేతులమీదుగా బహూకరించారు. రాజముడి కీరీటం, మకర కుండలాలు, తురాయి స్వామివారికి బహూకరించిన అనంతరం ప్రధానార్చకులు వాడపల్లి శ్రీనివాసాచార్యులు ఆభరణాలను స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి నీరాజన మంత్రపుష్పములు సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాజమహేంద్రవరం పెద్దిబొట్ల శ్యైలజబృందం వారిచే సంకీర్తన కచేరి అనంతరం రాఘువేంద్ర పద్మనాభ తీర్థభజన మండలి వారిచే విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం జరిగింది. భక్తులకు తీర్థ, ప్రసాదాలు వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వివిఎస్ఎస్ కృష్ణకుమార్, వాకచర్ల కృష్ణ, తలువూరి ప్రసాద్, నీలం గణపతి, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రకు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి:తెలు గుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తెలు గు యువత రాష్ట్ర అధ్యక్షులు జయరాం హైదరాబా దు నుండి అమరావతి వరకు ప్రారంభించిన సైకిల్ యాత్ర కు ఆంధ్ర బోర్డర్ గరికపాడు వద్దటిడిపి జాతీ య కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపా ల్ (తాతయ్య)స్వాగతం.పలికారు ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపాడు సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 18, ఏప్రిల్ 2022

## కష్టనష్టాల్లో ప్రభుత్వరంగ బ్యాంకులు

మీరేదైనా ప్రైవేట్ బ్యాంకులో అడుగుపెట్టి చూడండి. లాబీ మేనేజర్ మీకు ఎదురొచ్చి చిరునవ్వుతో స్వాగతం పలికి వచ్చిన పని అడిగి, అది చకచకా పూర్తికావడానికి సహాయపడతాడు. డబ్బు డిపాజిట్ చేయటానికి వెళితే అక్కడే ఉన్న మిషన్ దగ్గరకు తీసుకెళ్లి తానే ఆ మిషన్‌ను ఆపరేట్ చేసి, మీ పనిని సులభం చేస్తాడు. మిమ్మల్ని ఆనందంగా బయటకు పంపిస్తాడు. వీలు చిక్కితే తమ బ్యాంక్ ప్రాడక్ట్స్ (సేవలు) బ్రోచర్ చేతిలో పెట్టి వివరిస్తూ, తమ బ్యాంకుతో శాశ్వత అనుబంధం పెరిగేందుకు ప్రయత్నిస్తాడు. ప్రైవేట్ బ్యాంకుల్లో రెస్పాన్సివ్ మెకానిజం ఉంటుంది. ప్రింటర్ పనిచేయక మీరడిగిన స్టేట్‌మెంట్ కాపీ ఇవ్వలేకుంటే, రేపురా మాపురా అనకుండా మీ ఈ-మెయిల్‌కు పంపి మీ పని పూర్తిచేస్తాడు. ఏదైనా రుణం కావాలని వెళితే, వారే వెంటపడి మన దగ్గర కావలసిన డాక్యుమెంట్లు సేకరించి త్వరగా లోన్ చేతికందేలా చూస్తాడు. టెక్నాలజీ వాడకంలోనూ ప్రైవేట్ బ్యాంకుల్లోని యువసిబ్బంది ముందంజలో ఉన్నారు.ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనూ, ప్రత్యేకించి ఎస్‌బిఐలోను ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఈ బ్యాంకులన్నీ ఎప్పుడూ కిటకిటలాడుతుంటాయి. నెల మొదటి, చివరి వారాల్లో ఈ రద్దీ మరీ ఎక్కువ. సాధారణ ఖాతాదారులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాల కింద తమ ఎకౌంట్లలో జమచేసిన నగదును, పెన్షన్‌ను స్వయంగా ఎకౌంట్ల నుంచే డ్రా చేసుకోవటానికి నిరక్షరాస్య గ్రామీణులు, వయోవృద్ధులు తిప్పలు పడుతుంటారు. అందరినీ ఒకేగాట కట్టలేం. కానీ మొత్తం మీద ప్రభుత్వరంగ బ్యాంకుల్లో సిబ్బంది, ఖాతాదారుల పట్ల కస్సుబుస్సులాడుతుంటారు. క్యూలో ఓపిగ్గా నిరీక్షించి కౌంటర్ ముందుకు చేరుకోగలిగినా కన్నెత్తి చూసే తీరుబడి కూడా లేకుండా ఉంటారు కొందరు. ఇందుకు సిబ్బంది కొరత, పనిభారం కారణం కావచ్చు, తమ ఉద్యోగానికేం ఢోకా లేదన్న ధీమా కావచ్చు. ఖాతాదారు ఎకౌంట్ క్లోజ్ చేసుకుని ఎక్కడికీ పోడన్న నిర్లక్ష్యం కావచ్చు. కంప్యూటర్ల వాడకంలో న్యూ రిక్రూట్స్ వేగంగా పనిచేయగలుగుతుంటే, యాభై ఏళ్ల వయసులోని సిబ్బంది కొందరికి అంత తేలిగ్గా సులువులు ఒంటపట్టడం లేదు. ఒక అంచనా ప్రకారం ఎస్‌బిఐలో ఉద్యోగుల సగటు వయసు 44 ఏళ్లు. రిటైర్ అవుతున్నవారు అవుతుండగా, విఆర్‌ఎస్ ఇచ్చి మరికొంతమందిని వదిలించుకుంటున్నా, ఇంకా ఓల్డ్‌గార్డ్స్ నత్తలను మరిపిస్తూ ఖాతాదారుల సహనాన్ని పరీక్షిస్తున్నారు. క్షణాల్లో పూర్తికావలసిన పనికోసం కూడా పని ఒత్తిడి పేరుతో లంచ్ తర్వాత రండి అంటూ తిప్పి పంపిస్తున్నారు. కొన్ని బ్యాంకుల్లో రెండు మూడు రోజులపాటు కాళ్లరిగేలా తిరిగినా పని పూర్తికాని సందర్భాలు చాలా మందికి స్వానుభవమే.ప్రభుత్వరంగ బ్యాంకుల్లో సేవలు అధ్వానంగా ఉన్నా వాటినే ప్రజలు ఎందుకు పట్టుకు పాతర్లాడుతున్నారు? రెడ్ కార్పెట్ వేసి వెల్ కమ్ పలికే ప్రైవేట్ బ్యాంకులకు ఎందుకు వెళ్లడం లేదు? అనే ప్రశ్న తలెత్తక మానదు. ప్రభుత్వరంగ బ్యాంకుల చరిత్రలో దీనికి సమాధానం దొరుకుతుంది.?ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ నిర్ణయాలను తీసుకుని దేశ గతిని మలుపు తిప్పారు. ఆమె నిర్ణయంతో ప్రభుత్వరంగ బ్యాంకులు, ముఖ్యంగా ఎస్‌బిఐ మారుమూల గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించగలిగింది. దేశంలో 24వేల శాఖలతో, రెండున్నర లక్షల మంది సిబ్బందితో, 1,20,000 ఏటిఎంలతో ఎస్‌బిఐ విరాజిల్లుతోంది. గ్రామీణ అభివృద్ధిలో మరీ ముఖ్యంగా హరిత విప్లవం, క్షీర విప్లవాలను సాకారం చేయడంలో ప్రభుత్వరంగ బ్యాంకులు అభినందనీయ పాత్ర పోషించాయి. చిన్న, సన్నకారు రైతులు, చేతివృత్తుల వారికి బ్యాంకు రుణాలు విరివిగా అందుతూ, వారి జీవితాల్లో వెలుగుపూలు పూయిస్తున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు వాటికి విశ్వసనీయత ఎక్కువ. ఎస్‌బిఐలో డబ్బు దాచుకుంటే, రిజర్వ్ బ్యాంక్‌లో దాచుకున్నట్లేనన్న భరోసా చాలా మందిలో ఉంది. ప్రైవేట్, సహకార బ్యాంకులు ఎక్కువ వడ్డీ ఇవ్వజూపుతున్నా గత అనుభవాల దృష్ట్యా ప్రజలు వాటిని పూర్తిగా విశ్వసించటానికి సిద్ధంగా లేరు. ప్రైవేట్ బ్యాంకుల్లో సర్వీసు బాగున్నా, రుణాల ప్రాసెసింగ్ ఫీజు ఎక్కువ. మినిమమ్ బ్యాలెన్స్ ఎకౌంట్లు ప్రైవేట్ బ్యాంకుల్లో తక్కువ ఉంటాయి. కనీస ఖాతా నిల్వ 10వేలు, 25వేలు ఉంచాల్సిన ఎకౌంట్లు ఎక్కువ. వీటిలో కనీస మొత్తం ఏమాత్రం తగ్గినా పీనల్ ఫీజులను ముక్కుపిండి వసూలు చేస్తారు. అలాగే పలురకాల బ్యాంకు కార్డులను అందుబాటులోకి తెచ్చి డిస్కౌంట్లు, రివార్డుల పేరిట ఆకర్షించ చూస్తున్నారు. ఈ కార్డుల వార్షిక ఫీజు రూ.600 నుంచి రూ.2,500 వరకు ఉండవచ్చు. ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ ప్రకారం ఇవన్నీ జరుగుతున్నందున ఈ విషయంలో ప్రైవేట్ బ్యాంకులను ప్రత్యేకంగా తప్పుపట్టలేం.ప్రభుత్వరంగ బ్యాంకుల్లో దీనికి భిన్నంగా చాలా విషయాల్లో వెసులుబాట్లు ఉంటాయి. పైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వరంగ బ్యాంకులదే ప్రధాన పాత్ర. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కింద ప్రభుత్వరంగ బ్యాంకులు పెద్ద సంఖ్యలో జీరో బ్యాలెన్స్ ఖాతాలు తెరిచాయి. కరోనా కష్టకాలంలో వీధి వ్యాపారులకు పదివేల చొప్పున రుణవితరణ పథకాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. సామాజిక సంక్షేమ చర్యల్లో భాగంగా ప్రవేశపెట్టిన ఈ రుణపథకాన్ని ప్రధానంగా ప్రభుత్వరంగ బ్యాంకులే భుజానికెత్తుకున్నాయి.?కంప్యూటర్ల ప్రవేశం, బ్యాంకింగ్ రంగంలో అనూహ్య మార్పులకు శ్రీకారం చుట్టింది. అంతకు ముందు అంతా మాన్యువల్‌గానే సాగేది. భారీ లెడ్జర్లు ముందేసుకుని సిబ్బంది పనిచేసేవారు. లెడ్జర్‌లో ప్రతి ఖాతాదారుకు ఒక పేజీ కేటాయించి అందులో ఎంట్రీలు చేసేవారు. పాస్‌బుక్ అప్‌డేట్ చేయాలన్నా చేతిరాతే. చెక్కులు పాస్ అయి మన ఖాతాలో డబ్బు జమ కావాలంటే ఆ చెక్కు క్లియరింగ్ హౌస్‌కు వెళ్లి అక్కడ ఆమోదం పొందాల్సి వచ్చేది. అవుట్ స్టేషన్ చెక్కులను సంబంధిత బ్యాంకులకు రిజిస్టర్డ్ పోస్టులో పంపి క్లియరెన్స్ పొందేవారు. ఇందుకు వారం, పదిరోజుల సమయం పట్టేది. ఇప్పుడీ పనులన్నీ వేగంగా జరిగిపోతున్నాయి.1991లో ఆర్థిక సరళీకరణ తర్వాత బ్యాంకుల్లో కంప్యూటర్ల వాడకం బాగా పెరిగింది. ఇంటర్నెట్ సేవల విస్తృతితో బ్యాంకింగ్ వ్యవస్థలో అనూహ్య విప్లవాత్మక మార్పులు వచ్చాయి. వీటిలో నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-కామర్స్ పేమెంట్ సిస్టమ్, బయోమెట్రిక్, మొబైల్ ఎటిఎం వంటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఎన్‌ఆర్‌ఐలు తమ బంధువుల బ్యాంకు ఎకౌంట్స్‌కు సులువుగా వెంటనే నగదు బదిలీ చేయగలుగుతున్నారు.స్మార్ట్ ఫోన్ ఉండి గూగుల్‌పే, ఫోన్‌పే, పేటియం వంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని, బ్యాంక్ ఎకౌంట్‌తో లింక్ చేసుకుంటే, కాలు కదపకుండా క్షణాల్లో నగదు చెల్లింపులు జరప వీలేర్పడింది. నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో వీటికి విస్తృత ప్రచారం కల్పించి వినియోగంలోకి తెచ్చారు. కూరగాయలు, పండ్లు అమ్ముకునే చిరు వ్యాపారులు కూడా ఈ సౌకర్యంతో నగదు రహిత లావాదేవీలు జరుపుతున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) 2016లో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేస్ (యుపిఐ) సౌకర్యాన్ని వినియోగంలోకి తెచ్చింది. ఎన్‌పిసిఐ ద్వారా బ్యాంకులతో అనుసంధానమై డబ్బు బదిలీలు జరుపుతారు.ఇదిలావుంటే, ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరించే దిశలో మోదీ సర్కార్ చకచకా పావులు కదుపుతోంది. తొలి విడతగా రెండు బ్యాంకులతో మొదలుపెట్టి, అంచెలంచెలుగా బ్యాంకులను ప్రైవేటుపరం చేయాలన్నది ప్రభుత్వ అభిమతంగా కనపడుతోంది. అదే జరిగితే అలనాడు ఇందిర ఉద్దేశించిన బ్యాంకుల జాతీయకరణ లక్ష్యాలకు తూట్లు పొడిచినట్లే. ముమ్మందు సామాన్య రైతులు, బడుగు బలహీన వర్గాలు, చిరు వ్యాపారులు ఇప్పటి మాదిరి తేలిగ్గా రుణాలు పొందడం కష్టం కావచ్చు.ప్రభుత్వరంగ బ్యాంకులు క్రాస్‌రోడ్స్‌లో ఉన్నాయి. ఆధునిక టెక్నాలజీ ఆధారిత సేవలు విస్తృతంగా అందుబాటులో ఉన్నా పూర్తిగా వినియోగించుకోలేని కష్టమర్లు ఒకవైపు, సిబ్బంది కొరతతో అరకొర సేవలు మరోవైపు, ప్రైవేటీకరణ యత్నాలు ఇంకోవైపు ముప్పేటగా చుట్టుముట్టి బ్యాంకింగ్ వ్యవస్థకు సవాలు విసురుతున్నాయి.

# సామాజిక విప్లవ దార్శనికుడు



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక విప్లవ దార్శనికుడు. సామాజిక పునాదిని మార్చే భారతదేశాన్ని మనకు అందించారు. కార్ల్‌మార్క్స్ కమ్యూనిస్టు మానిఫెస్టో ఎంత విలువైందో అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన అంతే విలువైంది. డార్విన్ పరిణామ సిద్ధాంతం ఎంత విలువైందో అంబేద్కర్ రాసిన అస్పృశ్యులు ఎవరు, శూద్రులు ఎవరు కూడా అంతే విలువైంది. బెర్ట్రాండ్ రస్సెల్ రాసిన వెస్టర్న్ ఫిలాసఫర్స్ ఎంత మహోన్నత గ్రంథమో, అంబేద్కర్ రాసిన హిందూ మతంలోని చిక్కుముడులు కూడా అంతే విలువైనది. అందుకే ఆయన ప్రపంచ మేధావి అయ్యారు. ప్రపంచంలో 96 యూనివర్సిటీలు, హార్వార్డ్ యూనివర్సిటీ స్థాయిలో ఆయన పరిశోధనలు జరుగుతున్నాయి. 126 ఏళ్ళు అయినా ఆయన కీర్తి వన్నెతగ్గలేదు. అందుకే అంబేద్కర్ ఈ యుగకర్త. మేధో సంపత్తితో పాటు నిర్మాణ దక్షత, ఆచరణ ఆయన సొంతం. అంబేద్కర్ జ్ఞానతృష్ణ, పుస్తకాభిలాష మహోన్నతమైనది. ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన మూడు యూనివర్శిటీల నుంచి చరిత్ర, అర్థశాస్త్రం, రాజకీయ శాస్త్రం, రాజ్యాంగాలలో ఉన్నత డిగ్రీలను అందుకున్నారు. సుమారు ఏడు భాషలలో పాండిత్యం సంపాదించారు. 1929-1936 కాలంలో రాజ్యాంగబద్ధంగా దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని పోరాటం చేశారు. ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా, విశ్వవిద్యాలయాచార్యునిగా, రచయితగా, పోరాట వీరునిగా, రాజనీతిజ్ఞునిగా, ఆయన సామాజిక వాస్తవికత నుంచి అభివృద్ధి చెందడం వలన, ఆయన రూపొందించిన దర్శనం కూడా ఆచరణ యోగ్యంగా రూపొందింది. మానవుడు కేంద్రంగానే తత్వశాస్త్రాన్ని అభివృద్ధి చేశారు. మనిషిని కొలిచేది 'ప్రతిభే', పుట్టుక కాదు అని అంబేద్కర్ తేల్చారు. ఎంతటి ప్రతిభావంతుడైనా హీన కులంలో పుట్టినట్లయితే అదే దృష్టితో చూడటం వలన అతని ప్రతిభ వికసించడం లేదు. ఒక మనిషికుండే మానవ విలువ అతని పుట్టుక వలన కుదించబడుతుంది. ఈ విషయాన్ని తాత్విక పునాదుల నుంచే గాక తన వైయక్తిక సామాజిక జీవనం నుంచి కూడా ఆయన అధ్యయనం చేశారు. ఒక అస్పృశ్య కులం నుంచి పుట్టినవాడు మేధావిగా, నాయకుడిగా ఎదగడానికి ఎన్నెన్ని అడ్డంకులు వస్తాయో ఆయన తన జీవిత గమనంలో తెలుసుకున్నారు. ఆ విధంగా అర్థం చేసుకోవడం వలన ఆయన సుప్రసిద్ధ ప్రజాస్వామ్యవాదిగా, విశాల మానవతావాదిగా ఎదిగారు. మానవతావాదం, సాంఘిక ప్రయోజనం, సాంఘిక న్యాయం ఈ మూడింటికి ఆధారాలను బుద్ధుని ధర్మం నుండే గ్రహించారు. అంబేద్కర్ తత్వశాస్త్రంలో 'నైతికత' ముఖ్యం. అంబేద్కర్ బౌద్ధ ధర్మ స్వీకారం ఆయన తీసుకువచ్చిన తాత్విక విప్లవంగా గుర్తించబడింది. మెజార్టీ వర్గ సమాజం ఈ సంఘటనకు కదిలిపోయింది. 'భారతదేశంలో దళితులందరూ బౌద్ధ ధర్మాన్ని స్వీకరిస్తే భారత సామాజిక వ్యవస్థలో పెనుమార్పులు సంభవించి మెజార్టీ వర్గం మైనారిటీలో పడిపోతుంది. వారు ఏ కులం పునాదుల మీద వ్యవస్థను నిర్మించారో ఆ వ్యవస్థలో సమూలమైన మార్పులు ఆవిర్భవిస్తాయి' అని ఆయన విశ్వసించారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బౌద్ధ ఆలోచనా క్రమంలో విద్యాలయాల నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. ఆయన చెప్పింది బౌద్ధమతం కాదు. బౌద్ధ ధర్మం అంటే మానవతా ధర్మమే. ఆయన బుద్ధుణ్ణి హీనయానులు, మహాయానులు చెప్పినట్లు చెప్పక ఒక తాత్విక విప్లవవాదిగా చెప్పారు. సామాజిక వ్యవస్థ పునర్నిర్మాణానికి ప్రత్యామ్నాయాలన్నింటినీ శక్తిమంతంగా ప్రారంభించారు. సామాజిక పునరుజ్జీనవ కార్యక్రమానికిచ్చిన విలువ ఆయన ఆరోగ్యానికి ఇవ్వలేదు. కార్ల్‌మార్క్స్ రాసిన వర్గపోరాట సిద్ధాంతం, దానికి పునాదైన గతితార్కిక భౌతికవాదం ప్రపంచం మొత్తాన్ని పరిణామానికి గురిచేస్తున్నప్పుడు భారతదేశంలో బౌద్ధ విప్లవం పరిణామాన్ని తేగలుగుతుందా? బౌద్ధంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ విప్లవానికి సంబంధించిన ప్రణాళిక ఉందా? అనే ప్రశ్న వచ్చింది. అందుకే ఆయన ఈ విషయం మీద సమగ్రంగా చర్చించారు. అంబేద్కర్ మానవ పరిణామ శాస్త్రాన్ని శాస్త్రీయంగా చెప్పారు.అంబేద్కర్‌ది నిష్పాక్షికమైన దృష్టి. ఆయన ఏ అంశాన్నీ ఒక వర్గాన్నే దృష్టిలో పెట్టుకొని ఎప్పుడూ చెప్పలేదు. ఆయన మేధోసంపన్నతలో సామాజిక, ఆర్థిక సమతుల్యతకు సంబంధించిన తాత్వికత ముఖ్యమైనది. ఆయన ఏమి చెప్పినా రక్తపాతం లేకుండా జరగాలని, దానికి సంబంధించిన ప్రజా ఉద్యమం, ఒత్తిడి, తర్కం, వాదం, విశ్లేషణలను ముందుకు తీసుకెళ్ళారు. తన ప్రతిభా సంపత్తులను సమస్య మూల కారణాన్ని వెతకడానికి వినియోగించి సఫలీకృతులయ్యారు. ఈ అసమానతలకు మూలం కులమని, అది భౌతికంగా లేదని, భావనలో, విశ్వాసంలో ఉందని, కులానికి మూలమైన మతం, దాని పునాదుల్ని తొలిచివేయకుండా భారతదేశ విముక్తి సాధ్యం కాదని స్పష్టంగా చెప్పారు. భారతదేశంలో ప్రారంభమైన ఏ విప్లవం అయినా అది కులం ఊబిలోనే సతమతం అవుతుంది. కులానికి పునాది అయిన మతాన్ని విస్మరించి మనం ఉపరితలంలో ఎంత మాట్లాడుకున్నా మూలం ఘనీభవిస్తూనే ఉంటుంది. మళ్ళీ భారతదేశాన్ని పునర్నిర్మించాలంటే అంబేద్కర్‌ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఇక్కడే తప్పనిసరి అవుతుంది. అంబేద్కర్ ఇలా అన్నారు.. అధికారంలో ఉన్న వ్యక్తులు దేశ ప్రయోజనాల పట్ల నిర్ద్వంద్వమైన నిబద్ధత కలిగి ఉండేటువంటి ప్రభుత్వం మనకు కావాలి. న్యాయాన్ని ఇచ్చే సామాజిక, ఆర్థిక నియమావళిని సవరించేటటువంటి ప్రభుత్వం మనకు కావాలి. విప్లవం రక్తపాతం లేనిదైనా, ఉన్నదైనా దాని కారణంగా వచ్చే మార్పు మాత్రం అస్థిరం. ఈ ప్రక్రియలో చోటుచేసుకునే అయోమయం, విధ్వంసం భారీగా ఉంటాయి. దళితుల ఆర్థిక, సాంఘిక హక్కుల కోసమే గాక వారి రాజకీయ హక్కుల కోసం కూడా చారిత్రాత్మకమైన పోరాటాన్ని ఆయన గావించారు. రాజకీయంగా దళిత జాతులకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని ప్రయత్నించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, ఆదర్శం, నిజాయితీ, నీతి చాలా అవసరంగా చెప్పి ఆచరించారు. ఆయన ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ, నైతిక విప్లవాలు ఈనాటికీ అవసరం అయ్యాయి. రాజకీయ పార్టీలు ఆయన్ని దేవుడిగా చేసి కొలవడం వల్ల ప్రయోజనం లేదు. నైతిక రాజకీయ విప్లవం కోసం ఈ యుగకర్తను ఆచరించవలసిన చారిత్రక సందర్భం.

డాక్టర్ కత్తి పద్మారావు
9849741695

# 'మాస్కోవా' ఏం చెబుతోంది?



'మీకు మీ గురించీ తెలియాలి... శత్రువు గురించీ తెలియాలి. అది కొరవడితే ప్రతి యుద్ధంలోనూ ఓటమి తప్పదు' అంటాడు చైనా పురాతన సైనిక నిపుణుడు సన్ ట్జు. ఉక్రెయిన్‌పై వెనకా ముందూ చూడకుండా విరుచుకుపడి దురాక్రమణకు సిద్ధపడిన రష్యాకు తన గురించి మాత్రమే కాదు... తన ప్రత్యర్థి గురించి కూడా ఏమీ తెలియదని ఇప్పటికే అందరికీ అర్థమైంది. ఈలోగా దురాక్రమణ యుద్ధం మొదలై యాభై రోజులు కావొస్తున్న తరుణంలో నల్ల సముద్రంలో లంగరేసిన రష్యా యుద్ధనౌక 'మాస్కోవా'లో గురువారం ఉదయం హఠాత్తుగా పేలుళ్లు సంభవించి కుప్పకూలింది. ఉక్రెయిన్ దళాల దాడిలో అది నాశనమైందా... లేక అగ్ని ప్రమాదమే దాన్ని దహించిందా అన్నది వెంటనే తెలియకపోయినా ఈ ఉదంతం రష్యా సామర్థ్యాన్ని సందేహాస్పదం చేసింది. మాస్కోవా రష్యా అమ్ములపొదిలో ప్రధానమైన యుద్ధ నౌక.16 సూపర్ సోనిక్ దీర్ఘ శ్రేణి క్షిపణులను మోసుకెళ్లగల, ప్రత్యర్థులపై అవిచ్ఛిన్నంగా ప్రయోగించగల సామర్థ్యమున్న యుద్ధ నౌక. 2015లో సిరియా సేనలకు మద్దతుగా రష్యా సైన్యం దాడులు నిర్వహించినప్పుడు, అంతకు చాన్నాళ్లముందు 2008లో దక్షిణ ఒసేతియా, అబా?జియా ప్రాంతాలపై రష్యా నిప్పుల వాన కురిపించినప్పుడు మాస్కోవా పాత్రే ప్రధానమైనది. ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై విరుచుకుపడి నల్ల సముద్రంలోకి ఆ దేశ నావికాదళం ప్రవేశించకుండా చూడటంలోనూ మాస్కోవాదే కీలకపాత్ర. పైగా ఈ మహమ్మారి నౌకను ముంచింది ఉక్రెయిన్‌కు చెందిన చిన్నపాటి మానవరహిత యుద్ధ విమానం అంటున్నారు. మాస్కోవా లాంటి భారీ యుద్ధ నౌకను ఇలా దెబ్బతీయడం అసాధారణమైంది. ఆ నౌకను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు అందులో పటిష్టమైన ఆత్మరక్షణ వ్యవస్థ ఉంటుంది. వాయుమార్గంలో రాగల ఎలాంటి ప్రమాదాన్నయినా దూరంలో ఉండగానే రాడార్‌లు పసిగడతాయి. ఆ వెంటనే ఆత్మరక్షణ వ్యవస్థ అప్రమత్తమై క్షిపణుల్ని ప్రయోగించి వాటిని ధ్వంసం చేస్తుంది. కానీ ఉక్రెయిన్ వ్యూహం ముందు మాస్కోవా నిస్సహాయగా మారింది. దాడి జరిగిన రోజు ఆ ప్రాంతంలోని కల్లోల వాతావరణాన్ని ఉక్రెయిన్ సానుకూలంగా మలుచుకుని దొంగ దెబ్బ తీయగలిగిందంటున్నారు. ఈ కథనాలు నిజమే అయితే మాస్కోవాతోపాటు రష్యా పరువు కూడా నల్లసముద్రం పాలైనట్టే. నల్ల సముద్ర ప్రాంతం రష్యాకు అనేకవిధాల కీలకమైనది. అటు మధ్యధరా సముద్రంలోకి ప్రవేశించేందుకు ఉపయోగపడటంతోపాటు ఇటు నాటో దేశాలతో అదొక తటస్థ ప్రాంతంగా ఉంటున్నది. నల్లసముద్రానికి తూర్పున రష్యా, జార్జియా, దక్షిణాన టర్కీ, పశ్చిమాన రుమేనియా, బల్గేరియాలుంటే... ఉత్తర, వాయువ్య ప్రాంతాల్లో ఉక్రెయిన్ ఉంటుంది. అక్కడ రష్యా యుద్ధ నౌకల సంచారానికి రెండున్నర శతాబ్దాల చరిత్ర ఉంది. అనేకానేక రష్యా యుద్ధ నౌకలు మోహరించి ఉండే ప్రాంతంలో ఒక ప్రధాన యుద్ధ నౌకను గురి చూసి కొట్టడమంటే మాటలు కాదు. ఏం మాట్లాడాలో తెలియని అయోమయ స్థితిలో రష్యా పడిపోవడం స్పష్టంగా కనబడుతోంది. నౌకలో ఉంచిన ఆయుధాలు పేలడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుందనీ, నౌకలో ఉన్న 500 మంది నావికాదళ సభ్యులనూ సురక్షితంగా తీసుకురాగలిగామనీ రష్యా అధికారికంగా చెబుతోంది. క్షిపణి వాహకాలు సురక్షితంగా ఉన్నాయంటున్నది. గత నెలలో రష్యా ఆక్రమించుకున్న బెర్డిన్స్క్‌లోని అజోవ్ నౌకాశ్రయంలో ఉన్న ఆ దేశ యుద్ధ నౌకను ధ్వంసం చేశామని ఉక్రెయిన్ ప్రకటించింది. కానీ ఇంత వరకూ దానిపై రష్యా పెదవి విప్పలేదు.మాస్కోవా ఉదంతం అనేకవిధాల రష్యాను కుంగదీసింది. నల్ల సముద్ర ప్రాంతంలో రష్యా మోహరించిన నౌకలను చూసి నాటో దేశాలు బెంబేలెత్తేవి. దాంతో లడాయి బయల్దేరితే అది సమస్యాత్మకమవుతుందని భయపడేవి. రష్యా సైతం అక్కడి నౌకా శ్రేణులను గర్వకారణంగా భావించుకునేది. కానీ మాస్కోవా దెబ్బతినడంతో అదంతా గాలికి కొట్టుకుపోయింది. ఈ ఉదంతం వల్ల ఆ దేశం పైకి కనిపించేంత శక్తిమంతమైనది కాదనీ, దానికి యుద్ధ సంసిద్ధత సరిగా లేదనీ అందరికీ తేటతెల్లమైంది. అలాగే రష్యా తయారీ రక్షణ సామాగ్రి సామర్థ్యాన్ని మాస్కోవా ఉదంతం ప్రశ్నార్థకం చేస్తున్నది. ఏ దేశం ఉత్పత్తి చేసే రక్షణ సామగ్రికి ఏపాటి శక్తిసామర్థ్యాలున్నాయో నిగ్గుతేలేది యుద్ధ భూమిలోనే. ఆచరణలో ఏదైనా సరిగా అక్కరకు రావడం లేదని తేలితే ఆ రక్షణ సామగ్రికి గిరాకీ పడిపోతుంది. ఇప్పుడు మాస్కోవా ఉదంతం రష్యా తయారీ యుద్ధ నౌకల విషయంలో అలాంటి సందేహాలనే రేకెత్తిస్తోంది. వర్తమాన నాగరిక యుగంలో యుద్ధాలు దేనికీ పరిష్కారం కాదు. దురాక్రమణ ప్రారంభించిన నాటినుంచీ ఆంక్షల చట్రంలో చిక్కుకుని రష్యా ఆర్థికంగా విలవిల్లాడుతోంది. ఇప్పుడిప్పుడే దాని తాలూకు సెగలు అక్కడ కనబడుతున్నాయి. తనకున్న అపార చమురు, సహజవాయు నిక్షేపాలను ఎగుమతి చేస్తూ లక్షలాదిమందికి ఉపాధి కల్పించడంతోపాటు ఆర్థికంగా సుస్థిరమైన స్థానంలో ఉన్న రష్యాకు ఈ దురాక్రమణ గుదిబండలా మారింది. అటు రష్యా దాడుల పరంపరతో ఉక్రెయిన్ జనావాసాలన్నీ నాశనమవుతున్నాయి. వేలాదిమంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ అన్నివిధాలా దెబ్బతింది. ఇప్పటికైనా యుద్ధం వల్ల కలిగే అపారమైన నష్టాన్ని అందరూ గుర్తించాలి. ఇదిలాగే కొనసాగితే మూడో ప్రపంచ యుద్ధంగా ముదిరి, అణ్వాయుధాల ప్రయోగం వరకూ పోయే ప్రమాదం ఉన్నదని అమెరికాతోసహా అందరూ అర్థం చేసుకోవాలి. ఆయుధ సరఫరా కాదు... తక్షణ శాంతికి మార్గం వెదకాలని గ్రహించాలి.

# భారత్, అమెరికా మధ్య ఉక్రెయిన్ చిచ్చు



ఉక్రెయిన్ సంక్షోభం నేపథ్యంలో ఇటీవల అమెరికా, దాని మిత్ర దేశాల విదేశాంగ మంత్రులు ఒకరి తరువాత ఒకరు భారత్‌లో పర్యటించారు. రష్యా చర్యను ఖండించాలని భారత్‌పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నించాయి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ తటస్థ వైఖరితో ఉండటం వాటికి ఇబ్బందిగా మారింది. సార్వభౌమ దేశంపై ఆక్రమణకు పాల్పడిన రష్యాపై అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియాతో పాటు జర్మనీ, బ్రిటన్ సహా పలు పశ్చిమ యూరప్ దేశాలు కఠిన ఆంక్షలు విధించాయి. ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా అమెరికా ఈ సంక్షోభాన్ని ప్రపంచానికి చూపించాలని ప్రయత్నిస్తోంది. కనుక అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ తమ వెంట నడవకపోతే ఆమెరికా అంటున్న ప్రజాస్వామ్య పోరాటానికి అర్థం ఉండదు. అందుకే అన్ని దేశాలు భారత్ వెంటపడుతున్నాయి. అయితే.. ఈ విషయంలో భారత్ స్పష్టమైన వైఖరితో ఉంది. అయినప్పటికీ చాలా పెద్ద ఎత్తున ఒత్తిడి తెస్తున్నాయిరష్యాకు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితిలో ప్రవేశపెట్టిన తీర్మానాలన్నింటిలో భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉంది. తటస్థ వైకరి అవలంభించింది. ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయవద్దని అవెురికా అంటోంది. కానీ, యూరప్‌లోని మిత్రదేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా ఆపలేకపోయిన అమెరికా.. భారత్‌కు వద్దు అని ఎలా చెబుతుంది అనేది ప్రశ్న. తన చమురు అవసరాల కోసం రష్యా నుంచి చవకగా లభించే అవకాశాన్ని భారత్ ఎలా వదులుకుంటుంది? అందుకే అమెరికా ఏమనుకున్నా రష్యా నుంచి అయిల్ కొనుగోలు చేస్తోంది. అది మాత్రమే కాదు రష్యా నుంచి ఎస్ -400 క్షపణి వ్యవస్థ నుంచి కూడా వెనక్కి వెళ్లలేదు. అలాగే, రూపాయి-రూబుల్ మారకంలో వాణిజ్యం జరపటం వైపు భారత్ అడుగులు వేస్తోంది. వీటన్నింటి దృష్ట్యా భారత్-అమెరికా మధ్య పూడ్చలేనంత అగాథం ఏర్పడిందనే వాదన వినిపిస్తోంది. ఉక్రెయిన్ విషయంలో అమెరికా మాట వినకపోవటం నేరమా? ఆ మాటకొస్తే నాటో సభ్య దేశాలు కూడా అనేక సందర్భాలలో అమెరికా నిర్ణయాలపై వ్యతిరేక వైకరి తీసుకున్నాయి. ఉదాహరణకు ఉక్రెయిన్ నాటో సభ్యత్వంపై చాలా ఏళ్లుగా జర్మనీ, ఫ్రాన్స్ వీటో చేస్తూ వచ్చాయి. అలాగే అమెరికాకు ఇష్టం లేకపోయినా చమురు సరఫరా కోసం రష్యా నుంచి నార్త్‌స్టీమ్ 2 పైప్ లైన్‌ను జర్మనీ నిర్మిస్తోంది. అమెరికాతో సన్నిహితంగా ఉండే ఇజ్రాయెల్, టర్కీ, యూఏఈ రష్యాపై ఆంక్షలకు ఇష్టపడలేదు. అమెరికా మరో సన్నిహిత దేశం సౌదీఅరేబియాకు చైనాతో వ్యాపార బంధం బలపడుతోంది. చైనా అధినేత షీ జిన్‌పింగ్ వే నెలలో సౌదీ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సౌదీ అరేబియా నుంచి ఆయిల్ దిగుమతి చెల్లింపులను డాలర్లకు బదులు చైనా కరెన్సీ యువాన్‌లలో ఉండేలా ఒప్పందం ఫైనల్ అవుతుందని బావిస్తున్నారు. సౌదీ అరేబియా తన చమురు ఎగుమతులలో నాలుగింట ఒక వంతు చైనాకు విక్రయిస్తుంది. కనుక భారత్ మాత్రమే ఏదో తప్పు చేసినట్టు అమెరికా ఓవరాక్షన్ చేయటం ప్రపంచం గమనిస్తోంది. ప్రచ్చన్న యుద్ధం ముగిసిన ఈ మూడు దశాబ్దాలలో భారత్-అమెరికా మధ్య బంధం ఎంతో బలపడింది. భారత్ నాటో సభ్య దేశం కాకపోయినా ఆ స్థాయిలో భారత్‌ను అమెరికా తన మిలటరీ భాగస్వామిగా చేసుకుంది. ఇరు దేశాల మధ్య ఇప్పటికే సైనిక లాజిస్టిక్స్ మార్పిడి, సురక్షిత సమాచార మార్పిడి కోసం అనేక ఒప్పందాలు కుదిరాయి. వాటిలో జనరల్ సెక్యూరిటీ ఆఫ్ మిలిటరీ ఇన్ఫర్మేషన్ అగ్రిమెంట్ (2002), లాజిస్టిక్స్ ఎక్స్ఛేంజ్ మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ (2016), కమ్యూనికేషన్స్ కంపాటబిలిటీ అండ్ సెక్యూరిటీ అగ్రిమెంట్ (2018), బేసిక్ ఎక్స్‌చేంజ్ అండ్ కో-ఆపరేషన్ అగ్రిమెంట్-బెకా (2020) ఒప్పందం కుదిరాయి. తాజాగా అమెరికా, భారత్ 2+2 భేటీ సందర్భంగా కీలక రక్షణ ఒప్పందాలు జరిగాయి. దీని ప్రకారం అమెరికా యుద్ధ నౌకల నిర్వహణతోపాటు మరమ్మతులు చేసేందుకు భారత షిప్‌యార్డ్‌లను వినియోగించు కోనున్నారు. ఒకప్పుడు ఇరాక్ యుద్ధ సమయంలో అమెరికా విమానాలు ఇంధనం నింపుకునే విషయం మీదనే మన దేశంలో పెద్ద చర్చ జరిగింది. కానీ ఈ ఒప్పందంతో యుద్ధంలో దెబ్బతిన్న అమెరికా నౌకలు మన ఓడ రేవులలో మరమ్మతులు చేసుకునే వీలు కలుగుతుంది. సాధారణంగా నాటో సభ్య దేశాలు మాత్రమే అమెరికా యుద్ధ నౌకలకు ఇలాంటి అవకాశం ఇస్తాయి. ఎందుకంటే అవి సాధారణ నౌకలు కాదు.. యుద్ధ నౌకలు వేరు. యుద్ధ నౌకల మరమ్మత్తులకు అవకాశం ఇస్తే యుద్ధంలో పాల్గొన్నట్టే అవుతుంది. ఈవిధంగా అమెరికా భారత్ మధ్య బలమైన మిలటరీ భాగస్వామిగా మారింది. ఇప్పుడు విషయం ఏమిటంటే ఉక్రెయిన్ విషయంలో భారత్ వైకరిని అవెురికా తప్పుపట్టడం వల్ల ఎలాంటి పరిణామాలు జరుగతాయి. మరింత ఒత్తిడి తెచ్చి బహుశా అంతిమంగా రష్యా నుంచి భారత్ ఆయుధాలు కొనకుండా అమెరికా నుంచి కొనేలా చేయవచ్చు. నిజానికి, రష్యా పట్ల భారత్ వైకరి మారుతుందని నమ్మకం అమెరికాకు లేదు. ఐనా ఎందుకు ఈ స్థాయిలో ఎందుకుఎ ఒత్తిడి తెస్తున్నది అంటే ఆంక్షల బూచీ చూపి భారత్‌కు రష్యా ఆయుధ విక్రయాలను దూరం చేయటమే. ఇటీవలి 2+2 భేటీలో అవెురికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకన్ మాటలే దీనిని స్పష్టం చేస్తున్నాయి. రష్యా నుంచి ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థ కొనుగోలు చేస్తున్నందుకు ‘కాట్సా చట్టం’ ప్రకారం భారత్‌పై ఆంక్షలు విధించే విషయువై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన ఎందుకు అన్నాడో అర్థం చేసుకోలేమా? భారత్ మధ్య మైత్రి గతం అనే భావనలో అమెరికా ఉంది. తానే ఇప్పుడు భారత్‌కు మెరుగైన భాగస్వామిగా బావిస్తోంది. గత పదేళ్లుగా భారత్‌తో రక్షణ సంబంధాల్ని మరింతగా పెంచుకుంటోంది. ముఖ్యంగా ఇండో-పసిఫిక్ రీజియన్‌లో ఇరు దేశాల నేవీకి సంబంధించి సహకారం మెరుగవుతోంది. అమెరికా, భారత్ ఉమ్మడి శత్రువు చైనాను ఈ ప్రాంతంలో కట్టడిచేసేందుకు ఏర్పడిన క్వాడ్ కూటమిలో అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో పాటు భారత్ కూడా భాగస్వామి. కనుక గత ఇరవై ఏళ్లలో రక్షణ పరంగా అమెరికాతో కలిసి భారత్ ఇప్పటికే చాలా దూరం ప్రయాణించింది. వాస్తవానికి అమెరికాకు ప్రధాన శత్రువు రష్యా కాదు.. చైనా. ఇప్పుడు ఉక్రెయిన్ యుద్ధం వల్ల రష్యాను ప్రధాన శత్రువుగా అమెరికా ముందుకు వచ్చింది. కానీ దాని అసలు టార్గెట్ చైనా. అంతిమంగా ఇప్పుడు ప్రపంచ మార్కెట్‌లో పోటీ అమెరికా, చైనా మధ్యనే నెలకొని ఉంది. ఈ రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు. ఆర్థిక, సాంకేతిక, సైనిక పరంగా కూడా అమెరికాకు సరి జోడు చైనా మాత్రము. కనుక చైనాకు వ్యతిరేక అమెరికా నిర్మించే ఒక విస్తృత భాగస్వామ్య కూటమిలో భారత్ కీలక దేశంగా మారటం అనివార్యం. కనుక ఉక్రెయిన్ విషయంలో భారత్ వైఖరి అవెురికాకు నచ్చకపోయినా బంధం తెంచుకునే పరిస్థితి లేదు. కనుక ఆమెరికా, భారత్ మైత్రి ముగిసినట్టే అనే అభిప్రాయానికి రావటం సరికాదు.

## తమిళనాడులో గవర్నర్ జగడం

చెన్నై, ఏప్రిల్ 16, :రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఘర్షణ ఆ వ్యవస్థలు మరింత మెరుగ్గా పటిష్టంగా పని చేయడానికి దోహదపడాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢ విల్లుతుంది. కానీ ఆ ఘర్షణ రాజకీయ ప్రయోజనాల కోసం అయితే మాత్రం ఆ వ్యవస్థలు భ్రష్టు పట్టడం తప్ప మరో ప్రయోజనం సిద్ధించదు. తాజాగా తమిళనాడు సర్కార్, ఆ రాష్ట్ర గవర్నర్ల మధ్య రాజుకున్న వివాదం, అలాగే కేసీఆర్ సర్కార్, ఆ రాష్ట్ర గవర్నర్ తమిళసై మధ్య పెరిగిన దూరం రెండో కోవకే చెందుతాయి. అలాగే పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ ప్రభుత్వం - ఆ రాష్ట్ర రాజ్ భవన్ మధ్య కూడా అగాధమే నెల కొని ఉంది. అసలు రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్ ల మధ్య ఘర్షణ పూరిత వైఖరి ఎందుకు నెలకొంటున్నది? ఇందుకు కారణాలేమిటి? అన్న ప్రశ్నలకు మాత్రం సమాధానం ఒక్కటే. ఘర్షణ పూరిత వాతావరణం ఏర్పడటానికి బయటకు కనిపించే కారణాలేమైనా కావచ్చు.. అసలు కారణం మాత్రం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాల మధ్య ఉన్న వైరుధ్యాలే. రాజకీయ విభేదాలే. ఇందుకు సందేహం ఎంత మాత్రమూ లేదు. ఎందుకంటే కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే ఆ రాష్ట్రాలు, రాజ్ భవన్ మధ్య సంబంధాలు స్మూత్ గానే ఉంటున్నాయి. కానీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేసే పార్టీ అధికారంలో ఉన్నరాష్ట్రాలలో మాత్రం ఆయా ప్రభుత్వాలకు రాజ్ భవన్ తో పొసగని పరిస్థితులు నెలకొంటున్నాయి. తెలంగాణ విషయం తీసుకుంటే రాజ్ భవన్, తెరాస సర్కార్ విభేదాలు హస్తిన చేరాయి. స్వయంగా గవర్నర్ తమిళసై తెరాస సర్కార్ తీరుపై కేంద్రానికి నివేదిక ఇచ్చారు. అంతటితో ఆగకుండా.. విలేకరుల సమావేశంపెట్టి మరీ తనను కేసీఆర్ సర్కార్ అవమానిస్తున్నదంటూ.. విమర్శలు గుప్పించారు. అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదంటూ ఆరోపణలు గుప్పించారు. అసలు రాజ్ భవన్ కూ, సర్కార్ కు మధ్య అగాధం ఏర్పడటానికి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి ప్రభుత్వం సిఫారసు చేసిన వ్యక్తిని గవర్నర్ ఆమోదించకుండా వెనక్కు పంపడమేనన్నది బయటకు చెబుతున్న కారణం. అయితే తెలంగాణ ప్రభుత్వం మాత్రం రాజ్ భవన్ బీజేపీ కార్యాలయంలా పని చేస్తున్నదంటూ విమర్శలు గుప్పిస్తున్నది. ఇక తమిళనాడు విషయానికి వస్తే నీట్ మినహాయింపునకు ఆ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లును గవర్నర్ తిప్పిపంపారు. వైద్య విద్యలో ప్రవేశానికి నిర్వహించే నీట్ ను తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నది. నీట్ వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని, ప్రైవేటు ట్యూషన్లు, కోచింగ్ లు తీసుకోగలిగిన సంపన్న కుటుంబాల విద్యార్థులకు మాత్రమే ప్రయోజనం చేకూరుతోందన్నది తమిళనాడు సర్కార్ వాదన, నీట్ లో ఫైయిలై తమిళనాట పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా తమిళనాడు సర్కార్ ప్రస్తావించింది. అయితే నీటి మినహాయింపు బిల్లును గవర్నర్ తిప్పి పంపడంతో తమిళనాడు ప్రభుత్వం గత సెప్టెంబర్ నెలలో మరో బిల్లు రూపొందించింది. అసెంబ్లీలో దానిని ఆమోదించి గవర్నర్ కు పంపింది. గవర్నర్ ప్రభుత్వం పంపిని బిల్లును రాష్ట్రపతికి పంపాల్సి ఉంటుంది. ఏమైనా అభ్యంతరాలు ఉంటేసమీక్ష కోసం తిప్పి పంపించాలి. కానీ తమిళనాడు గవర్నర్ ఆ రెండూ చేయలేదు. బిల్లును తన వద్దే ఉంచుకుని నిర్ణయం వెలువరించకుండా జాప్యం చేస్తూ వచ్చారు. ప్రభుత్వం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేయడంతో అనివార్యంగా బిల్లును అసెంబ్లీకి పంపారు. గవర్నర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ డీఎంకే ఎంపీలు పార్లమెంటులో చర్చకు కూడా పట్టుబట్టారు. ఈ విషయంపై వివాదం అలాగే ఉన్న సమయంలో తమిళనాడు గవర్నర్ బిల్లుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇది వివాదానికి మరింత ఆజ్యం పోసింది. ఇటు తెలంగాణ సర్కార్, అటు తమిళనాడు సర్కార్ కూడా రాజ్ భవన్ (గవర్నర్) కేంద్ర ప్రభుత్వఆదేశాలకు పని చేస్తున్నాయని విమర్శిస్తున్నాయి. గవర్నర్ లు రాష్ట్రంలో కేంద్రం ఏజెంట్లుగా పని చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. మొత్తం మీద కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ బీజేపీయేతర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో తమ రాజకీయ ప్రయోజనాల పరిరక్షణకు దోహదపడేందుకు వీలుగా గవర్నర్ వ్యవస్థను వడుకుంటోందన్న ఆరోపణలు ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుంచీ వినవస్తున్నయి. గవర్నర్ వ్యవస్థపై రాష్ట్రల వ్యతిరేకత ఈ రెండు రాష్ట్రాలతోనే మొదలు కాలేదు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా తమ రాష్ట్ర గవర్నర్ మోడీ సర్కార్ ఏజెంట్ అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో దివంగత ఎన్టీఆర్ కూడా గవర్నర్ వ్యవస్థ అనవసరం అంటూ నినదించిన సంగతి తెలిసిందే. నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా అప్పట్లో ఆయన గవర్నర్ల వ్యవస్థ రద్దు చేయాలంటూ జాతీయ స్థాయిలో చర్చకు తెరలేపారు. మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ వైరుధ్యాలు ఉంటే ఆయా రాష్ట్రాలలో గవర్నర్ల తీరు వివాదాస్పదంగా మారుతున్నది. ఈ పరిస్థితి తలెత్తకుండా రాజకీయ నేపథ్యం ఉన్న వ్యక్తులను గవర్నర్ లుగా నియమించే సంప్రదాయానికి స్వస్తి చెప్పాల్సిన అవసరం ఉంది.

## భారత్ లో ఫోర్త్ వేవ్ ప్రకంపనలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 17, :కరోనా వైరస్ అదుపులోకి వచ్చిందని ఊపిరి పీల్చుకుంటున్న వేళ.. మళ్ళీ దేశంలోనే అనేక రాష్ట్రాల్లో కోవిడ్ కొత్త కేసులు నమోదవుతూ ఆందోళలన రేకెత్తిస్తున్నాయి. ముంబై, ఘజియాబాద్, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో కరోనా మహమ్మారిమళ్ళీ తన ప్రతాపం చూపిస్తోంది. ఉత్తరాదిన మళ్లీ వేగంగా వ్యాప్తిస్తుంది. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులే టార్గెట్‌గా మహమ్మారి చాపకింద నీరులా వ్యాపిస్తుంది. దీంతో పలు చోట్ల మళ్లీ ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఢిల్లీలో ఒక్కరోజులోనే 50 శాతం కేసులు అధికంగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తుంది. కొద్ది రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలోకరోనా కేసుల సంఖ్య పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఏ ఒక్కరికీ కరోనా సోకినా పాఠశాలను తాత్కాలికంగా మూసివేయాలని సూచించింది. విద్యార్థులు, సిబ్బంది మాస్కులు, భౌతిక దూరం పాటించాలని స్పష్టం చేసింది. ఢిల్లీలో గురువారం 325 మందికి కరోనా సోకింది. సోమవారం నాటి కేసులతో పోలిస్తే 237% పెరుగుదల కనిపించింది. ఒక్క వారంలో పాజిటివిటీ రేటు 0.5% నుంచి 2.39%కి పెరిగడం ఆందోళన కలిగిస్తోంది. వసంత్‌కుంజ్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 8 మంది పిల్లలు, ఇద్దరు సిబ్బందికి పాజిటివ్‌గా తేలినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడా స్కూల్ లో కూడా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అక్కడ 23 మంది విద్యార్థులకు కరోనా సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో స్కూల్ ను మూసివేశారు. ఘజియాబాద్‌లోని స్కూల్ లో కూడా ఇద్దరు విద్యార్థులకు వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో స్కూల్ కు 3 రోజుల సెలవులు ప్రకటించారు.భారత్‌లో కొత్త వేరియంట్ ఎంట్రీ కలకలం రేపుతోంది.కరోనా ముప్పు తగ్గలేదు..జాగ్రత్త అని హెచ్చరిస్తున్నారు అధికారులు. మరోవైపు కరోనా ముప్పు తగ్గలేదని.. జాగ్రత్తగా ఉండాల్సిందేనని చిఊూ పదే పదే హెచ్చరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో భారత్ లోనూ కరోనా కొత్త వేరియంట్ ఎంట్రీ అయ్యిందన్న విషయం తీవ్ర కలకలం రేపుతోంది. ఒమిక్రాన్‌కి సంబంధించిన మ్యూటెంట్ కేసులు ముంబైలో నమోదవ్వడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇక ప్రధాని నరేంద్రమోదీ సైతం కోవిడ్ ముప్పు ముగిసిపోయిందని అనుకోవడానికి వీల్లేదని, జాగ్రత్తగా ఉండాలని ఈ మధ్యే హెచ్చరించారు. అంతుకు ముందు రోజు ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకున్న ఓ సంఘటన మళ్లీ ఉలిక్కి పడేలా చేసింది. నోయిడాతో పాటు, గజియాబాద్‌లోని పాఠశాలల్లో పలువురు విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఒక్కసారిగా అలర్ట్ అయిన అధికారులు వెంటనే మూడు పాఠశాలను మూసివేశారు. గజియాబాద్‌లోని రెండు ప్రైవేటు స్కూల్స్‌తో పాటు, నోయిడాలోని మరో పాఠశాలలో మొత్తం 16 కరోనా కేసులు నమోదయ్యాయి.అయితే వీరికి సోకిన వైరస్ ఎక్స్‌ఈ వేరియంట్ అన్న దానిపై మాత్రం ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదని అధికారులు తెలిపారు. వీలైనంత ఎక్కువగా పరీక్షలు చేస్తున్నామని కరోనా వ్యాప్తికి అడ్డుకట్ట వేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు అధికారులు. నోయిడా పాఠశాల మళ్లీ ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించింది. పాఠశాలల్లో పూర్తిగా శానిటైజేషన్ చేసిన తర్వాత పరిస్థితుల అనుగుణంగా ఏప్రిల్ 18 నుంచి తిరిగి పాఠశాలలను ప్రారంభించనున్నారు.దేశంలో మళ్లీ కేసులు పెరిగితే ఫోర్త్ వేవ్ ఖాయమంటున్నారు వైద్య నిపుణులు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కరోనా రూల్స్ పాటించాలని హెచ్చరిస్తున్నారు. క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవాలని, శానిటైజర్లను ఉపయోగించాలని అధికారులు సూచిస్తున్నారు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న కరోనా కాటు వేయడం కాయమంటున్నారు.

## సన్‌రైజర్స్ ధమాకా.. వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ విజయం




ముంబై: సన్‌రైజర్స్ హైదరాబాద్ దుమ్మురేపుతోంది. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్లతో విజయం సాధించి వరుసగా నాలుగో విజయాన్ని కైవసం చేసుకుంది. పంజాబ్ నిర్దేశించిన 152 పరుగుల విజయ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. 14 పరుగుల వద్ద కెప్టెన్ కేన్ విలియమ్సన్ (3) అవుటయ్యాడు. అయితే, అభిషేక్ శర్మ (31), రాహుల్ త్రిపాఠి (34), మార్కరమ్ (41), నికోలస్ పూరన్ (35) రాణించడంతో హైదరాబాద్ అలవోక విజయాన్ని అందుకుంది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో 151 పరుగులకు ఆలౌట్ అయింది. హైదరాబాద్ బౌలర్ల నిప్పులు చెరిగే బంతులకు పంజాబ్ బ్యాటర్లు తలవంచారు. వరుస పెట్టి వికెట్లు సమర్పించుకున్నారు. ముఖ్యంగా ఉమ్రాన్ మాలిక్ 4, భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లు తీసి పంజాబ్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చారు. అయితే, ఒక్క లివింగ్‌స్టోన్ మాత్రం క్రీజులో కుదురుకుని బ్యాట్ ఝుళిపించాడు. 33 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 60 పరుగులు చేశాడు. దీంతో పంజాబ్ ఆ మాత్రం పరుగులైనా చేయగలిగింది. తాజా గెలుపుతో హైదరాబాద్ నాలుగో స్థానానికి చేరుకోగా, పంజాబ్ ఏడో స్థానానికి దిగజారింది.

## ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ప్రజా ప్రతినిధులు



బెల్లంపల్లి ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి : బెల్లంపల్లి మండలం, చంద్రవెల్లి గ్రామంలో, నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మహాలక్ష్మీ ఆలయ నిర్మాణ పనులకు, ఆదివారం నాడు ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య .ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ తోంగల సత్యనారాయణ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేనికుంట్ల ప్రవీణ్, సర్పంచ్ అశోక్ గౌడ్ , ఎంపీటీసీ అంకు , ఆకెనపల్లి ఎంపిటిసి సుభాష్ రావు , మండల తెరాస పార్టీ అధ్యక్షుడు గణేష్ గౌడ్ , ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆప్ ఎంపీకి లీగల్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ వివాదానికి తెర లేపారు. నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ అంటే 'భారత్ కీ జాహిల్ పార్టీ' అని చద్దా అన్నారు. బీజేపీ గూండాలు, పోకిరీల పార్టీగా మారిందని తీవ్ర విమర్శలు చేశారు. రాఘవ్ చద్దా ప్రకటన బీజేపీ నేతలను ఉలిక్కిపడేలా చేసింది. సరీన్ తన న్యూఢిల్లీ చిరునామాలో చద్దాకు లీగల్ నోటీసు పంపారు. ఐపిసి సెక్షన్లు 499, 500 కింద అతనికి రాతపూర్వక క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు తప్పుడు, దురుద్దేశపూర్వకంగా ప్రతిష్టను తగ్గించి, సమాజంలోని ప్రజల మనస్సులలో బీజేపీకి వ్యతిరేకంగా దుష్ప్రవర్తన సృష్టించారు. ఈ వ్యాఖ్యలు కించపరిచేవి, పరువు నష్టం కలిగించేవిగా ఉన్నాయి. మొత్తం బిజెపిని హత్య చేయడంతో ఈ మాటలు సమానం" అని ఆ నోటీసులో పేర్కొన్నారు. అశోక్ సరీన్ ఆదివారం పంపిన లీగల్ నోటీసులో మూడు రోజుల్లోగా ఆప్ నాయకుడు రాతపూర్వకంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సివిల్, క్రిమినల్ ఫిర్యాదు దాఖలు చేస్తామని హెచ్చరించారు. కాగా, దీనిపై వ్యాఖ్యానించేందుకు రాఘవ్ చద్దా అందుబాటులోకి రాలేదు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## తుర్కయంజాల్లో నేడు వివిధ దేవాలయాలకు పునర్నిర్మాణ శంకుస్థాపనలు,హోమాలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17 ప్రజాపాలన ప్రతినిధి :అబ్దుల్లాపూర్మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నేడు సోమవారం తేది 18.4.2022 రోజున ఉదయం 6 గంటలకు తుర్కయంజాల్ లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో వినాయక స్వామి,సుబ్రహ్మణ్య స్వామి,అయ్యప్ప స్వామి, శివాలయం,సత్యనారాయణ స్వామి,అమ్మవారి ఆలయాల పునర్నిర్మాణం కోసం హోమ కార్యక్రమాలు,శంకుస్థాపనలు జరుపబడతాయని,ఈ కార్యక్రమానికి అందరు ఆహ్వానితులేయని తెలిపారు.దయచేసి ఈ హోమ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వాళ్ళు తమ జంటలతో అయినా సరే లేదా ఎవరైనా పాల్గొనవచ్చునని,హోమ కార్యక్రమానికి సకాలంలో విచ్చేసి తీర్థ ప్రసాదలను స్వీకరించి,అనంతరం భక్తులకు భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశామని తుళ్ళ నర్సింహా గౌడ్ తెలిపారు.

## వర్ధంతి కార్యక్రమానికి హాజరైన దుర్గం చిన్నయ్య, నల్లాల ఓదెలు



బెల్లంపల్లి ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి ఎంపీడీఓ గా పనిచేస్తున్న డి, రాజేందర్ భార్య కీ"శే" రాజేశ్వరి ప్రథమవర్ధంతి కార్యక్రమానికి బెల్లంపల్లి లోని తన స్వగృహానికి ఆదివారం నాడు విచ్చేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ టి, సత్యనారాయణ , బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్ , మండల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల తెరాస పార్టీ అధ్యక్షుడు గణేష్ గౌడ్ , వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్17 ప్రజాపాలన ప్రతినిధి :ఆదివారం ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డు లో వడ్డెర వృత్తిదారుల సమస్యలపై జిల్లా సదస్సు జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేతి వృత్తిదారుల రాష్ట్ర నాయకులు పి ఆశయ్య మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు వడ్డెర వృత్తిదారులకు కాంట్రాక్టు పనులు 30% రిజర్వేషన్లు ఇవ్వాలని అదేవిధంగా వడ్డెర వృత్తిదారులకు లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన జాతిగా ఉందని అన్నారు వడ్డెర వృత్తిదారులు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం వడ్డెర వృత్తిదారుల సంగం రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లపు విగ్నేష్ మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా క్వారీల పైన పూర్తి హక్కులు వడ్డెర వృత్తిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు వడ్డెర వృత్తిదారుల పరిస్థితి రోజురోజుకు కడు పేదరికము మగ్గుతున్నారు వారి అభివృద్ధి కోసం బడ్జెట్లో 2500 కోట్లు కేటాయించాలని భూమిలేని వారికి మూడు ఎకరాల భూమి ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన వడ్డెర వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని వడ్డెర వృత్తిదారులకు ప్రమాదవశాత్తు జరిగిన చనిపోయినవారికి 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వం ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అంతేకాకుండా వృత్తి రక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు ఇల్లు లేనివారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు పత్తి వెనుకబడిన వడ్డెర వృత్తిదారులకు 10 లక్షలు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు జిల్లా సదస్సును జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఓ ఓ సి సి ఐ నేషనల్ చీఫ్ అడ్వైజర్ గుంజ నరసింహ రావు ఓ సి సి ఐ నాయకులు మానయ్య సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ దేరంగుల రామకృష్ణ జిల్లా నాయకులు కొంచెం బిక్షమయ్య గోవుల రాజు కోడుదల శీను పల్లపు శివ సంపంగి సురేష్ సంపంగి నరసింహ దేరంగుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ బొగ్గుల గుట్ట సీతా రామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం నల్లవెల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బొగ్గుల గట్టు శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ జాతరలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి , ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, స్థానిక ఎంపిటిసి, ప్రజాప్రతినిధులు మర్రి నిరంజన్ రెడ్డి ని, ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు, సీతారామచంద్ర స్వాముల వారి దీవెనలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు, జాతరలో పాల్గొన్న యువకులు ప్రజలందరూ మర్రి నిరంజన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ యాదయ్య, స్థానిక ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్,దింది రామ్ రెడ్డి, సర్పంచ్ పాండు రంగారెడ్డి, మాల్ మాజీ సర్పంచ్ చిన్నోల జాంగిర్, యాచారం మాజీ సర్పంచ్ యాదయ్య ,గూన్ గల్ మాజీ ఎంపిటిసి యాదయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి , ఎమ్మెన్నార్ టీం సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు ,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామిశెట్టి హైమావతి నేత్ర దానం



మధిర ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి : పట్టణంలో మరణించిన శ్రీమతి రామిశెట్టి హైమావతి నేత్రాలను వారి కుటుంబ సభ్యులు దానం చేయడం పట్ల ఖమ్మం నేత్రనిధి ఆద్వర్యంలో, వారి కుటుంబ సభ్యులకు భర్త: శ్రీ రామిశెట్టి రోశయ్య మరియు కుటుంబ సభ్యులు భక్త కన్నప్ప పేరుతో ప్రశంసాపత్రమను, జ్ఞాపికను నేత్రనిధి కార్యదర్శి శ్రీ రాయపూడి అనంత పద్మనాభము అందజేసారు. మరియు ఈ నేత్రదాన ప్రోత్సాహకులు శ్రీ సముద్రాల లక్ష్మీపతి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నేత్రనిధి కార్యదర్శి మాట్లాడుతూ చనిపోయన వారి నేత్రాలను దానం చేస్తే, కార్నియా అంధత్వంతో బాధపడుతున్న ఇద్దరి అంధులకు చూపు రావడం జరుగుతుందని వివరంచారు. మనిషి చనిపోయిన 8 గంటల లోపుగా కంటి పై పొరను తీసినచో అవి పనికి వచ్చును. కావునా చనిపోయిన వెంటనే నేత్రనిధి ఫోన్ నెంబర్ 9397191919 కి సమాచారం అందించినచో, ఇంటికే వచ్చి కుటుంబ సబ్యుల అంగీకారంతో నేత్రాల పై పొరలను (కార్నియా) తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతీఒక్కరు నేత్రదానాన్ని తమ కుటుంబ సాంప్రదాయంగా మర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష సీనియర్ నాయకులు శ్రీ పోతినేని సుదర్శన్ , నున్నా నాగేశ్వర రావు , ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి శ్రీ రాయపూడి అనంత పద్మనాభము , లక్ష్మీపతి , హరి ప్రసాద్ మరియు తదితరలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న కోటా రాంబాబు



మధిర ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి పరిధిలో ఆదివారం నాడు మొదటిగా సిద్దారెడ్డి బజారు నందు మందడపు సతీష్ కుమార్తె దుర్గా చాందిని వివాహ ప్రధాన వేడుకకు హాజరై నూతన వధువు ఆశీర్వదించారు అనంతరం సుందరయ్య నగర్ నందు రామిశెట్టి రోశయ్య సతీమణి రామిశెట్టి హైమావతి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం సిద్దారెడ్డి బజారు నందు ఇటీవలే మరణించిన కోడెం సారంగపాణి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాలలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు జాగృతి నియోజకవర్గ ఇన్చార్జి బొబ్బిల్లపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మేడిపల్లి, ఏప్రిల్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సూచించారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో సేవ్ హాస్పిటల్ వారి సహకారంతో పంచవటి కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి డిప్యూటి మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందాలనే సంకల్పంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఆదివారం ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు వారి ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కల్పించడం, ఉచితంగా మందులు అందించడం ద్వారా వారి ఆరోగ్య సమస్యలను సత్వరమే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న సేవ్ హాస్పిటల్ వారు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కౌడే పోచయ్య, హాస్పిటల్ డైరెక్టర్ సామ రాజిరెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి,బండారి మల్లేష్, రాధాకృష్ణ, వి.శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ఉపామహేశ్వర్ రావు, చాడ సురేందర్ రెడ్డి,డాక్టర్లు,వైద్య సిబ్బంది, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగాం జిల్లా కేంద్రంలో ఆరోగ్య మేళా కార్యక్రమం

హైదరాబాద్ 17 ఎప్రిల్ ప్రజాపాలన: వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆజాదిక అమృత్ మహోత్సవం సందర్భంగా జనగాం జిల్లా కేంద్రంలో ఆరోగ్య మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగుతుంది. భారత్ కు స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగుతుంది.. దీనిలో భాగంగా నే జనగాం జిల్లా కేంద్రంలో ఆరోగ్య మేళా కార్యక్రమం తేదీ 18 ఎప్రిల్ రోజున ప్రిస్టన్ గ్రౌండ్ లో ఉదయం 8 గంటల నుండి పెద్ద ఎత్తున ఆరోగ్య మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగుతుంది. వివిధ రకాల వ్యాధులను జబ్బులను నయం చేయడానికి నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరిగుతుంది. వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోజరిగే ఈ గొప్ప అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో కరపత్రాలను కూడా విడుదల చేయడం జరిగింది. వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య మేళా కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు వరం లాంటిది. ప్రజాప్రతినిధులు నాయకులు మండల గ్రామ స్థాయి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ అవకాశాన్ని జనగాం జిల్లా వాసులే కాకుండా ఇతర ప్రాంత ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కిషోర్ తాల్క కోరారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బాధావత్ సైదులు నాయక్..



కొణిజర్ల, ఏప్రిల్ 17 (ప్రజాపాలన న్యూస్): లికొణిజర్ల మండలంలోని మేకాలకుంట గ్రామానికి చెందిన గుగులోతు నక్రు కుమారుడు రామారావు, సత్యవతి నిశ్చితార్థ వేడుక ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు బాధావత్ సైదులు నాయక్ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచ్ నరసింహారావు, ఎంపీటీసీ మదన్ లాల్, నాయకులు గుగులోతు బాలు, ధరావత్ మాన్సింగ్, గుగులోతు సంతూ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఆశ

అప్పట్లో 1960-70లలో పోస్టల్ టెలిగ్రామ్ డిపార్ట్‌మెంట్ కలిసి పిఅండ్‌టి డిపార్ట్‌మెంట్ అని పిలిచేవాళ్ళు. టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ ప్రత్యేకంగా ఉండేది. కేంద్ర ప్రభుత్వం తాలూకు ఈ శాఖల్లో హెచ్‌ఎస్సీ మార్కులు ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేసుకునేవారు. నా మార్కులకు పోస్టల్ ఉద్యోగం దొరుకుతుందని పూర్తి నమ్మకంగా ఉండేది. మా పెదనాన్న కొడుకు మిట్టపెల్లి లింబయ్య పోస్టల్ ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ బీడీలు చేస్తుండేవాడు. అలా ఫస్ట్‌క్లాస్ వచ్చిన వాళ్ళు చాలామంది పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగం కోసం ఆశగా ఎదురుచూస్తుండేవారు. ఆశ మనిషిని బతికిస్తుంది. లక్ష్యాలు జీవితాన్ని ముందుకు నడుపుతాయి. పట్టుదల జీవితానికి పెట్టుబడిగా గమ్యం చేరుతారు. కానీ నా విషయంలో ఇవన్నీ వైఫల్యం చెందాయి. నా ఆశ ఓటమి పాలైంది. తొమ్మిదేళ్ల నిరుద్యోగానికి దారి వేసింది. జీవితంలో నిరాశ కమ్ముకుంది. ఆరు, ఏడు తరగతుల దాకా మా టీచర్లు మీరు భావి, భారత పౌరులని మీలోని నెహ్రూలు, గాంధీలు, అంబేద్కర్‌లు, డాక్టర్లు, ఇంజనీర్లు వున్నారు. మీలో ఎందరో మంత్రులుగా కూడా ఎదుగుతారు. మీరు ప్రధానమంత్రులు కావచ్చు. ముఖ్యమంత్రులు కావచ్చు అంటూ ఉత్సాహపరిచారు. కానీ ఉన్నత విద్య ద్వారా ఏమేమి ఉద్యోగాలు సంపాదించవచ్చో మాకు 12వ తరగతికి వచ్చేసరికి ఏమీ తెలియలేదు. స్వామి వివేకానందలాగా, త్యాగ పురుషుల్లాగా ఎలా ఎదగవచ్చో చెప్పారు. కానీ ఉద్యోగం, జీవితం గురించి మా విద్య ద్వారా ఏమీ తెలుసుకోలేకపోయాము. పూర్వం 12 సంవత్సరాలు గురువు దగ్గర విలు విద్యలు వగైరా నేర్చుకొన్నాక పద్దెనిమిదేళ్ల వయస్సులో యువరాజుగా, యువమంత్రిగా పట్టాభిషేకం చేసేవాళ్లని కథల్లో చదివాను. మేము 12వ తరగతి పాసయ్యాక మాక్కూడా అంతస్థాయి రావాలి. నిరుద్యోగులుగా ఎందుకు వుండి పోవాల్సి వస్తున్నది? అమ్మ వద్ద బంగారు కడియం, బంగారు తీగ, గుండ్లు మొదలైనవి కలిసి ఆరేడు తులాల దాకా బంగారం వున్నప్పటికీ ఎందుకు కాలేజి చదవలేక పోయాను? ఎందుకు సైన్స్ ల్యాబ్ డిపాజిట్ 15 రూపాయలు కట్టలేక పోయాను? ఎందుకు డిపాజిట్ కోరారు? లక్షల రూపాయలు విద్యకోసం కేటాయించే ప్రభుత్వానికి 15 రూపాయలు డిపాజిట్ అంత అవసరమా? ఏదైనా ల్యాబ్‌లో పగలగొడితే ఆ నష్టాన్ని 12వ తరగతి పాసై టి.సి. తీసుకొని వెళ్లేటప్పుడు వసూలు చేసుకోవచ్చు కదా! చిన్నప్పటి ఆశలు, లక్ష్యాలు కుదేలైనప్పుడు అందులోంచి తేరుకొని తిరిగి జీవితాన్ని పట్టుదలతో గెలుచుకోవడం అంత సులభం కాదు. గుండె జారిపోతుంది. తోటివాళ్లు, తల్లిదండ్రులు, బంధువులు హేళనగా మాట్లాడతారు. ఏ పని చేయకుండా వుండడం అనేది చదువుకోవడమే దండగ, కులవృత్తి చేస్తేనే మంచిది, చదువుకున్న వాడు పనికి వంగడు అని చెబితే విన్నారా అని విమర్శించడానికి సాకులు చాలా వుండేవి. ఈ అవమానాలన్నీ కులవృత్తి చేసే, కులవృత్తిపై ఆధారపడి బతికే మా సమాజంలో ఎదురయ్యాయి. వ్యవసాయం, చాలినంత సంపాదన, ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వాళ్లకు ఇలాంటి అవమానాలు, నిరాశలు ఎదురైనా తట్టుకొని నిలబడతారు. మాకు ఆ ఆసరా లేదు. తండ్రిలేని పిల్లలకు భవిష్యత్ పట్ల ఆశలు ఎవరు కల్పిస్తారు? మాకు మేము నిర్ణయించుకున్న లక్ష్యాల్లో, ఆశల్లో వాస్తవాలు ఎంత అనేది నిర్ణయించేది ఎవరు? ఇలా అజ్ఞానంలో కొట్టుమిట్టాడాను. నాలాగే ఎందరో.... నేను బీడీల కూలీ డబ్బులు సకాలంలో అందక, తిండికి కూలిపైసలు సరిపోక ఉపవాసాలు ఉంటూ రోజుల తరబడి గడిపిన కాలంలో వందల పద్యాలు, శ్లోకాలు అన్నీ మర్చిపోయాను. జ్ఞాపకశక్తి బాగా దెబ్బతిన్నది. దాంతో నిరాశా, నిస్పృహలు మరింత పెరిగాయి. అయిదేళ్ళ తరువాత జ్ఞాపకశక్తిని తిరిగి పెంచుకున్నప్పటికీ పద్యాలు, పాటలు మొదటి లైన్లు తప్ప మిగతావి గుర్తుండని స్థితి కొనసాగింది. ఒకే ఒక ఆశతో, లక్ష్యంతో జీవించడం మంచిది కాదు. ప్రత్యామ్నాయాలు కూడా ఆలోచించుకోవాలి. రెండు, మూడు రకాల రంగాలను, లక్ష్యాలను ఏక కాలంలో ఆలోచిస్తూ అలా ముందుకు సాగితేనే ఏదో ఒక దాంట్లో దారి దొరుకుతుంది. లక్ష్యం ముందుకు సాగుతుంది. నిరుద్యోగ కాలంలో కాని, ఉద్యోగ జీవితంలో కాని, ఉద్యమ జీవితంలో కాని నేను ఎప్పుడూ ఇలా ఆలోచించలేకపోయాను. ఒకే ఒక లక్ష్యం, ఒకే ఒక ఆశతో ముందుకు సాగాను. ఉద్యోగం చేస్తూ ఉద్యమాల్లో తిరుగుతున్నప్పుడు ఉన్నత విద్యకు సంబంధించి పరీక్షలు, డిపార్ట్‌మెంటల్ పరీక్షలు రాయడాన్ని నిర్లక్ష్యం చేశాను. దానివల్ల ఎంతో కోల్పోయాను. ఇది అర్థం కావడానికి చాలా కాలం పట్టింది. ఇలా జీవితంలో గురువు, గైడ్ లేకపోవడం వల్ల జరిగిన నష్టాలు జీవితాన్ని కష్టాల పాలు చేశాయి. ఎదగనీయకుండా చేశాయి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# డయాబెటిక్ నివారణకు శ్రీ క్యూర్ ప్రొడక్ట్



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :డయాబెటిక్ వ్యాధి గ్రస్తుల నివారణకు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి తయారు చేసిన శ్రీ క్యూర్ ఔషధాన్ని శ్రీ వర్ ఫార్మా కంపెనీ ఆదివారం మార్కెట్లో కి విడుదల చేసింది. హైదరాబాద్ లోని మారియట్ హెూటల్ జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్లు రామకృష్ణ, ప్రభావతి, మేనేజింగ్ డైరెక్టర్లు అరుణ్ ఠాగూర్ , కల్పన లు ఆవిష్కరించారు. అనంతరం సోమాజిగూడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ చైర్మన్ రామకృష్ణ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.డయాబెటిక్, సొరియాసిస్, బొలుసు తదితరుల వ్యాధుల సత్వర నివారణకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ప్రకృతి పరంగా లభించే ఆయిల్స్, విటమిన్ల సమ్మేళనం తో ఈ ఔషధాన్ని తయారు చేసినట్టు వివరించారు. అమెరికా మార్కెట్లో సక్సెస్ అయిన ఈ డ్రగ్ పేటెంట్ హక్కులను ఇండియా లో తమ సంస్థ పొందిందని తెలిపారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ ఠాగూర్ మాట్లాడుతూ...ప్రతి సామాన్యుడికి శ్రీ క్యూర్ ప్రొడక్ట్ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్లీనిక్ లోనే కాకుండా తమ ఉత్పత్తులను డోర్ డెలివరీ చెయ్యనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తమ సంస్థ ద్వారా ఎముకల పటుత్వం కొరకు మల్టీ విటమిన్, ఔషధాలను మార్కెట్ లో ప్రవేశ పెట్టామన్నారు. ముఖ్యంగా డయాబెటిక్ వ్యాధిగ్రస్తులకు శ్రీ క్యూర్ ప్రొడక్ట్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ ఏడాది ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 300 , ఇండియా వ్యాప్తంగా రాబోయే ఐదేళ్లలో 10 వేలకు పైగా థెరపటిక్ క్లినిక్ లను ప్రారంభించ నున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# మయూరధ్వజుని దానశీలతకు ప్రతీక ధ్వజస్థంభం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 17 ఏప్రిల్ ప్రజాపాలన : మయూరధ్వజుని దానశీలతకు ప్రతీక ధ్వజస్థంభం అని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. ఆదివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ధారూర్ మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామంలో పునఃనిర్మాణం చేసిన హనుమాన్ మందిరం ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాభారతంలో మయూరధ్వజుని దానశీలతకు మెచ్చి, శ్రీకృష్ణుడు ఇచ్చిన వరంతో నేడు దేవాలయాల ముందు ధ్వజ స్తంభంగా కొలువై, పూజలు అందుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలోధారూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, వేణుగోపాల్ రెడ్డి ముచ్చర్ల సంతోష్ కుమార్ గుప్తా నరోత్తం రెడ్డి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనే మానవమనుగడకు మూలాధారం



వికారాబాద్ బ్యూరో 17 ఏప్రిల్ ప్రజాపాలన : హనుమాన్ జన్మదినోత్సవాన్ని అంగరంగవైభవంగా జనరంజకంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఆలంపల్లిలో గల వీరహనుమాన్ దేవాలయం నుండి శివరాంనగర్ లోని సంతోషిమాత దేవాలయం వరకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ చిత్ర పటాన్ని పుర వీధుల గుండా ఊరేగింపు తీశారు. ఊరేగింపులో భాగంగా వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ లు బ్యాండ్ వాయిస్తూ భక్తులను రంజింపజేశారు. విద్యార్థుల యోగచాప్ విన్యాసాలు కనురెప్పలు వాల్చనీయలేదు. వాయిద్యాలకు అనుగుణంగా యువత నృత్యాలు శోభాయాత్రను కనులకు ఇంపుగా మార్చాయి. జై శ్రీరాం, జై హనుమాన్ నినాదాలతో నగర వీధులన్నీ పులకించాయి. కాషాయ వర్ణశోభితమైన ఊరేగింపును చూడడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి నయనానందం పొందారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నగర పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జన్మదిన వేడుకలు జరిగాయి.

# అటవీశాఖ అధికారులు గొర్ల కాపరి పై దాడి ఆపాలి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17 ప్రజాపాలన ప్రతినిధి :గొర్రెలు, మేకల పెంపకదార్ల సమస్యల పరిష్కారనికి ఏప్రేల్ 19 నా జరిగే రంగారెడ్డి జిల్లా సదస్సును జయప్రదం చేయాలి గోర్లు మేకల పెంపకందార్ల ఇబ్రహీంపట్నం మండల్ కార్యదర్శి కోడూరి రమేష్ మాట్లాడుతూ పెత్తుల్లాలో గొర్ల మేకల కాపర్లని కల్సి వాళ్ళ సమస్యలు తెలుసు కొని మాట్లాడుతూ జిల్లాలో వెంటనే గొర్ల పంపిణి చేయాలి. అని అదే విధముగా నగదు బదిలీ చేసి నచ్చినా చోటనే గోర్లు కొనుగోలి చేసుకొనే అవకాశం కల్పించాలి అని అదేవిదంగా 50 సంవత్సరాలు దాటినా గొర్ల కాపర్లకు 3000/ పింఛను ఇవ్వాలి అని అదేవిదంగా గొర్లకు మేత వనరులు కల్పించాలి గొర్ల కాపారులపై అటవీ శాఖ అధికారులు దాడులు ఆపాలి అని అడవుల్లో గోర్లు మెపడానికి అధికారులు అవకాశం ఇవ్వాలి ఇన్సూరెన్స్ గొర్లకు ఉచితముగా ఇవ్వాలి అని ప్రతి గ్రామనికి వెటనారి పశు వైద్య అధికారి నియమించాలి వెంటనే కాలిగా వున్నా వెటర్నరీ డాక్టరలను నియమించాలి గొల్ల కురుమ యువతకు 3000000 లక్షల రూపాయలతో గొర్ల షెడ్లు నిర్మించి ఇవ్వాలి.అని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గోర్లు మేకల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు అచ్చన బీరప్ప బండ బీరప్ప చేగురి యాదగిరి కోడూరి పాండు కోడూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు మాదగోని జంగయ్య గౌడ్, యండి. రహీం. షరీఫ్



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా మంచల్ మండలం. అరుట్ల గ్రామంలో రంజాన్ ఉపవాస మాసం సందర్భంగా. శనివారం రాత్రి ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని. జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక మజీద్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా వైయస్సార్ తెలంగాణ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకుడు యండి. రహీం షరీఫ్ హాజరు అయ్యి ఈ సందర్భంగా మాట్లాడుతూ కులం మతాలకు అదితంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం చాలా సంతోషకారం అన్నారు ఎల్లప్పుడూ హిందు ముస్లిం బాయి బాయి అంటూ కలిసి మెలసి ఉండాలి అన్నారు ఈసందర్భంగా రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ మైనార్టీ సోదరుల కోసం స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మైనార్టీ సోదరుల గుండెలో నిలిచిన మహా నియుడు స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి, అని ఈ సందర్భంగా గుర్తు చేసారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ ఇబ్రహీంపట్నం మండలం యువజన విభాగం నాయకుడు గోరెంకాల నంద కుమార్ ముదిరాజ్ ముస్లిం సోదరులు యండి. నజీర్ జీలని మియా గలబ్ యూసుఫ్ బాబుజాని ఇర్ఫాన్ సాజిన్ అజిమ్ పాషా ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు

# ఆదుకోండి బాబు ఆదుకోండి



మధిర ఏప్రిల్ 17 ప్రజా పాలనప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు ఉన్న బడ్డీ కొట్టు అన్నీ కూడా గత పది రోజుల నుంచి తొలగించడం జరుగుతుంది కానీ కొంతమంది వ్యాపారస్తులు ఇబ్బందుల పాలవుతున్నారు గత ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారాన్ని సాగిస్తూ జీవనం గడుపుతున్నారు కావున వారు జీవనోపాధి పోవటం వలన కనీసంగా కుటుంబాలను గడుపుకునే స్తోమత కూడా లేని వాళ్ళు చాలామంది ఉన్నారు కావున ఇది గ్రహించి మునిసిపాలిటీ వారు వారికి ఏదైనా సదుపాయం అనగా ఒక ప్రభుత్వ స్థలంలో ఈ చిరు వ్యాపారస్తులు చిరు వ్యాపారం చేసుకునే వారికి మున్సిపాలిటీ పరిధిలో ఏదో ఒక చోట చోటు ఇప్పించవలసింది గా కోరుతున్న చిరు వ్యాపారాలు వీలైనంత తొందరగా ఏదో ఒక నిర్ణయం మున్సిపాలిటీ అధికారులు తీసుకోకపోతే మా బతుకులు బజారున పడతాయని చిరు వ్యాపారస్తులు ఆ పోతున్నారు వేలకు వేలు అద్దెలు కట్టే పరిస్థితి లేదు అని తెలుపుతున్న చిరు వ్యాపారాలు ఎప్పటికైనా దీనిని గమనించి ఏదో ఒక నిర్ణయం మున్సిపాలిటీ అధికారులు సరైన రీతిలో స్పందిస్తారని కోరుతున్న చిరువ్యాపారస్తులు.

### జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పలువురు పరామర్శ




మధిర ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు వివిధ కుటుంబాలను పరామర్శించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మరణించిన కొడెం సారంగపాణి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారుసిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి రోశయ్య సతీమణి రామిశెట్టి హైమావతి గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో వారి కర్మ కు హాజరై చిత్ర పటానికినివాళి అర్పించి సీనియర్ నాయకులు రోశయ్య ని పరామర్శించారుఈ కార్యక్రమంలో పట్టణ వివిధ హెూదాల్లో ఉన్న తెరాస పార్టీ నాయకులు కనుమూరి వెంకటేశ్వరావు రామారావు అప్పారావు వార్డు కౌన్సిలర్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో సాయి బాబా కు వెండి శంఖు వితరణ



మధిర ఏప్రిల్ 17 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు షిరిడి సాయిబాబా సన్నిధిలో దాతల సహకారంతో భక్తులు చల్లగుండ్ల ఆంజనేయులు సత్యవతి దంపతుల కుమారుడు చల్లగుండ్ల మనోహర్ కృష్ణపుట్టినరోజుసందర్భంగా సాయిబాబా గుడి లో వెండి శంఖం వితరణ చేసినారు. వారికి వారి కుటుంబ సభ్యులకి ఆ బాబా ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ మనోహర్ కృష్ణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన సాయిబాబా భక్త బృందం .

# మేకవనంపల్లిలో ఘనంగా హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు

### సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 17 ఏప్రిల్ ప్రజాపాలన : ఆధ్యాత్మిక చింతన, భక్తిభావనలు మానవులలో పెంపొందితే శాంతి సౌఖ్యాలు పరిఢవిల్లుతుందని మేకవనంపల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి ఆకాంక్షించారు. మోమిన్పేట్ మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను వీరహనుమాన్ తన చల్లని చూపులతో అనునిత్యం కాపాడుతాడని పేర్కొన్నారు. దుష్టశక్తుల నుండి మానవలోకాన్ని రక్షిస్తాడని స్పష్టం చేశారు. హనుమాన్ చందన తిలకం నుదుట దిద్దుకుంటే ఆరోజంతా శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని వెల్లడించారు. భూతప్రేత పిశాచాలు హనుమాన్ తిలకం పెట్టుకున్న వారి దరిదాపుల్లోకి రావని స్పష్టం చేశారు. లోకహితార్థం అవతరించిన అవతార మూర్తి హనుమంతుడని కొనియాడారు. గ్రామం అంతా కాషాయ వర్ణంతో శోభిల్లిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేకవనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ళ అంజిరెడ్డి, ఎంపిటిసి గోవర్ధన్ రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, కారోబార్ శ్రీనివాస్, గ్రమస్థులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# సుక్కు శిష్యుడు నిలబడేనా?



ఇండస్ట్రీలో ఇప్పటికే చాలా మంది దర్శకులున్నారు. స్టార్ డైరెక్టర్స్ నుంచి యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ వరకు తమ సత్తాని చాటుతున్నారు. అయితే ఈ మధ్య ఇండస్ట్రీలో స్టార్ డైరెక్టర్ సుక్కు బ్యాచ్ పెరుగుతోంది. ఈయన స్కూల్ నుంచి వస్తున్న వారి సంఖ్య క్రమ క్రమంగా పెరుగుతోంది. కానీ సక్సెస్ అవుతున్న వారి సంఖ్య మాత్రం పెరగడం లేదు. సుకుమార్ వద్ద దర్శకత్వ శాఖలో పని చేసిన మరో అసిస్టెంట్ అంటే సహాయ దర్శకుడు డైరెక్టర్గా పరిచయమవుతున్నారు. దిల్ రాజు సోదరుడైన శిరీష్ తనయుడు ఆశిష్ రెడ్డి హీరోగా కొత్త చిత్రం సెల్ఫిష్ ఇటీవల పూజా కార్యక్రమాలతో మొదలైన విషయం తెలిసిందే. ఈ మూవీ ద్వారా సుకుమార్ మాజీ అసోసియేట్ కాశి విశాల్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దాదాపు సుక్కు వద్ద 5 ఏళ్ల పాటు అసోసియేట్ గా వర్క్ చేసిన కాశీ విశాల్ సెల్ఫిష్ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సందర్భంగా ఆసక్తికరమైన ఓ చర్చ మొదలైంది. ఇండస్ట్రీలో వున్న టాప్ డైరెక్టర్ లైన త్రివిక్రమ్ రాజమౌళి బోయపాటి శ్రీను ల వద్ద దర్శకత్వ శాఖలో పని చేసిన చాలా మంది దర్శకులుగా నిలబడాలని ప్రయత్నాలు చేశారు. కానీ ఎవరూ పెద్దగా రాణించలేదు. కానీ సుకుమార్ స్కూల్ నుంచి వచ్చి వాళ్లలో కొంతలో కొంత వరకు నిలబడ్డారు. మంచి విజయాల్ని అందించారు. ఓ అసిస్టెంట్ ఏకంగా బ్లాక్ బస్టర్ హిట్ నే అందించి గురువుగా సుక్కుని గర్వపడేలా చేశాడు. సుకుమార్ స్కూల్ నుంచి ఇప్పటి వరకు నలుగురు దర్శకులుగా పరిచయం అయ్యారు. కుమారి 21 ఎఫ్ తో పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకుడు సినిమాతో హరి ప్రసాద్ జక్కా చక్కిలి గింత తో వేమారెడ్డి ఉప్పెనతో సానా బుచ్చిబాబు దర్శకులుగా పరిచయం అయ్యారు. అయితే ఇందులో సానా బుచ్చిబాబు మాత్రమే ఉప్పెన తో బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకుని స్టార్ డైరెక్టర్ ల జాబితాలో చేరిపోయాడు. అయితే మిగతా వాళ్లు మాత్రం ఇప్పటికీ దర్శకులుగా స్ట్రగుల్ అవుతూనే వున్నారు. ఈ దశలో సుక్కు దగ్గర అసోసియేట్ గా వర్క్ చేసిన కాశీ విశాల్ దర్శకుడిగా సెల్ఫిష్ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దిల్ రాజు శిరీష్ ల వారసుడు ఆశిష్ రెడ్డి హీరోగా నటిస్తున్న ఈ మూవీ ఇటీవలే మొదలైంది. తెలంగాణ స్లాంగ్ లో సాగే ఈ మూవీలో సుక్కు శిష్యుడు డైరెక్టర్ గా సక్సెస్ అవుతాడా? అని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. కాశీ.. బుచ్చిబాబులా సక్సెస్ అవుతాడా? లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## "సర్కారు వారి పాట" రిలీజ్ పై నో కాంప్రమైజ్.?

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ సినిమా అయినటువంటి "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో మహేష్ ని ఎప్పుడుడెప్పుడు చూద్దామా అని మహేష్ ఫ్యాన్స్ తో పాటు జెనరల్ మూవీ లవర్స్ ఉవ్విళ్లూరుతున్నారు. అయితే గత కొన్ని రోజులు నుంచి మాత్రం ఈ సినిమా రిలీజ్ డేట్ పరంగా పలు ఊహాగానాలు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై మాత్రం లేటెస్ట్ క్లారిటీ వినిపిస్తుంది. మేకర్స్ అయితే ఎట్టి పరిస్థితుల్లో ఈ సినిమాని అనుకున్న డేట్ మే 12కే రిలీజ్ చేయబోతున్నట్టు ఫిక్స్ అయ్యారట అందులో నో కాంప్రమైజ్ అన్నట్టు తెలుస్తుంది. సో ఈ సినిమా రిలీజ్ డేట్ లో అయితే ఎలాంటి మార్పు లేదని చెప్పాలి. ఇక ఈ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నాడు.

# వర్మ మళ్లీ హర్టయ్యాడట.. ఎందుకో?




వర్మకు ఏ చిన్న ఇన్సిడెంట్.. వీడియో లభించినా కోతికి అరటిపండు దొరికినట్టే అవుతోంది. దాన్ని ఆధారంగా చేసుకుని తనకు తగ్గట్టుగా అన్వయించుకుంటూ సెటైర్లు వేసేస్తున్నాడు. ఇటీవల కేజీఎఫ్2 రిలీజ్ తరువాత ఈ మూవీ వొాన్ స్టార్ లా దూసుకుపూఒతోందని సౌత్ నుంచి డబ్బింగ్ అయిన బాహుబలి 2 కేజీఎఫ్ 2 రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి బాలీవుడ్ కు షాకిచ్చాయని ఇప్పుడు బాలివుడ్ పరిస్థితి ఏంటని వరుస కామెంట్ లు చేసిన వర్మ మరో అడుగు ముందుకేశారు. కేజీఎఫ్ 2 బాలీవుడ్ వాళ్లకు హారర్ సినిమాతో సమానమని ఈ సినిమా విజయంతో వాళ్లు నిద్రలేని రాత్రలు గడపడం ఖాయమని సెటైర్లు వేశాడు. ఇదిలా వుంటే వర్మ మరోసారి మెగా హీరోలపై పడ్డాడు. గతంలో బన్నీని పాన్ ఇండియా స్టార్ అంటూ భవిష్యత్తులో మెగా ఫ్యామిలీ బన్నీ తాలుక అని చెప్పుకోవాల్సి వస్తుందని సెటైర్లు వేసిన వర్మ తాజాగా చిరు చరణ్ లకు సంబంధించిన ఓ వీడియోని షేర్ చేసి మళ్లీ రెచ్చిపోయాడు. చరణ్ చిరులపై వ్యంగ్యంగా కామెంట్ చేశాడు. కొరటాల శివ దర్శకత్వంలో మెగాస్టార్ నటించిన చిత్రం ఆచార్య. ఈ చిత్రంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ మూవీని ఏప్రిల్ 29న అత్యంత భారీ స్థాయిలో మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ ని ప్రారంభించిన మేకర్స్ తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ని విడుదల చేసింది. ట్రైలర్ లో ఊహించని విధంగా ఇద్దరి పాత్రలు వుండటం.. చరణ్ పాత్ర తో ట్రైలర్ మొదలు కావడంతో మెగా ఫ్యాన్స్ పట్టరాని ఆనందంతో ఊగిపోతున్నారు. ఈ మూవీ రిలీజ్ రోజు ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ రిలీజ్ మరో రెండు వారాలు వున్న నేపథ్యంలో ఈ చిత్రంలో చరణ్ చిరుపై చిత్రీకరించిన సాంగ్ కు సంబంధించిన లిరికల్ వీడియోని మేకర్స్ ఈ నెల 18న విడుదల చేస్తున్నారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ వీడియోని విడుదల చేసింది. ఈ వీడియోలో చిరు చరణ్ ల మధ్య సరదా సంభాషణ సాగింది. నువ్వు నన్ను డామినేట్ చేస్తావా అంటూ చిరు - చరణ్ ల మధ్య జరిగిన సంభాషణ శనివారం నుంచి నెట్టి వైరల్ గా మారింది. అయితే ఈ వీడియోని రీట్వీట్ చేసిన వర్మ ఈ సంభాషణ లో తగ్గేదేలే అనే మాటలు వాడినందుకు హర్ట్ అయ్యానని సెటైర్లు వేశాడు. నేను హర్ట్ అయ్యాను. వాళ్లిద్దరు సినిమా గురించి మాట్లాడుతూ తగ్గను తగ్గేదేలే.. అని అల్లు అర్జున్ డైలాగ్ లు వాడటం చూస్తుంటే బన్నీ న్యూ మెగాస్టార్ హీరో అని చరణ్ - చిరంజీవి రుజువు చేసినట్లుగా వుంది అంటూ వివాదాస్పదంగా స్పందిచాడు వర్మ. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్ గా మారింది.

# మాధవన్ కొడుకుపై ప్రశంసల వెల్లువ



డాక్టర్ కొడుకు డాక్టర్..యాక్టర్ కొడుకు యాక్టర్ కావడాన్ని మనం చూసి ఉంటాం. ఇతర రంగాల్లోకి వెళితే వారిని వింతగా చూస్తాం.. లగ్జరీల్లో పెరిగిన వారంతా తండ్రుల వారసత్వంలోనే ముందుకు వెళుతుంటారు. అయితే కొందరు చెడ ఆవాసాలతో చెడ్డ పేరు తెచ్చుకున్న వారు కూడా ఉన్నారు. బాలీవుడ్ అగ్రహీరోల వారసులు ఇప్పటికే డ్రగ్స్ సహా పలు కేసుల్లో చిక్కుకొని చెడ్డ పేరు తెచ్చుకున్నారు. అయితే తమిళ హీరో మాధవన్ కొడుకు మాత్రం సినీ రంగంలో కాకుండా మరో రంగంలోకి సత్తా చాటుతున్నాడు. అతడి ప్రతిభకు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. సెలబ్రెటీల వారసులు ఇలా ఉండాలంటూ మాధవన్ కొడుకు వేధాంత్ ను ఉదాహరణగా చూపిస్తున్నారు. మాధవన్ తన కొడుకును ఎంత పద్ధతిగా పెంచాడంటూ ప్రశంసలు కురిపిస్తుంటారు. తాజాగా మాధవన్ కొడుకు వేధాంత్ మరోసారి దేశానికి సిల్వర్ పతాకాన్ని సాధించాడు. డేనిష్ ఓపెన్ 2022లో మాధవన్ కొడుకు వేధాంత్ కు వెండి పతకం లభించింది. ఈ విషయాన్ని మాధవన్ సోషల్ మీడియా ఖాతా ద్వారా ప్రకటించాడు. మాధవన్ తన కొడుకు ఫొటోను మాత్రమే కాకుండా మొదట వచ్చిన బంగారు పతకం సాధించిన వ్యక్తి ఫొటో కూడా షేర్ చేసి అభినందించాడు. భారతదేశానికి సాజన్ ప్రకాష్ బంగారు పతకాన్ని వేదాంత్ మాధవన్ సిల్వర్ పతాకాన్ని సాధించారని గర్వంగా చెప్పుకొచ్చాడు. ఇక ఈ నేపథ్యంలోనే గురువైన ప్రదీప్ కు థ్యాంక్స్ చెప్పాడు మాధవన్. స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కూడా మాధవన్ థ్యాంక్స్ చెప్పేశాడు. ఇలా మాధవన్ పెట్టిన ట్వీట్ కు జనాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. మాధవన్ ను అతడి కొడుకును ఆకాశానికెత్తేస్తున్నారు. వారసులు అంటే ఇలా ఉండాలని.. కొడుకు ఇష్టాన్ని గౌరవిస్తూ ప్రోత్సహిస్తున్న మాధవన్ మీద నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.


# వరుస 100 కోట్ల క్లబ్ లతో మోతెక్కిస్తున్న సౌత్




వైరస్ ఉప్పెన వెలసింది. సౌత్ సినిమా మెరిసింది. కరోనా కోరలు కొన్నాళ్ల పాటు విషం చిమ్మినా కానీ వినోద పరిశ్రమ గెలుపును ఆపలేదని ప్రూవ్ అయ్యింది. మహమ్మారీ వెళ్లాక.. కేవలం రెండు వారాల గ్యాప్ లో వచ్చిన రెండు సౌత్ సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో సంచలన విజయం సాధించాయి. వీటిలో ఇటీవల సౌత్ నుంచి వచ్చి హిందీ మార్కెట్లో అద్భుత వసూళ్లను సాధించిన సినిమాల్లో ఆర్.ఆర్.ఆర్ - కేజీఎఫ్ 2 ఉన్నాయి. కేవలం తొలి వీకెండ్ లోనే 200కోట్లు పైగా వసూళ్లతో సంచలన విజయం సాధించాయి. కేవలం హిందీ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమాలు తొలి వీకెండ్ లో నే 100 కోట్ల గ్రాస్ వసూలు చేయడం హాట్ టాపిక్ గా మారింది. క్రైసిస్ అనంతరం ఇవి సంచలన విజయాలుగా నమోదయ్యాయి. ఆర్.ఆర్.ఆర్ ముందు ఇంకేదీ నిలవలేదు. హిందీ బాక్సాఫీస్ గడగడలాడింది. మూడు వారాల పాటు ఎదురే లేకుండా ఆర్.ఆర్.ఆర్ హవా సాగింది. ఇప్పుడు కేజీఎఫ్ 2 క్రేజ్ హిందీ బాక్సాఫీస్ వద్ద ఇతర సినిమాల్ని డామినేట్ చేయడం చర్చనీయాంశమైంది. కొన్ని థియేటర్లలో అదనంగా కుర్చీలు యాడ్ చేయాలని ప్రేక్షకులు డిమాండ్ చేశారని హిందీ వెబ్ సైట్లు పేర్కొనడం మూవీ క్రేజ్ ని వెల్లడిస్తోంది. ఇక ఇప్పట్లో సౌత్ సినిమాని డామినేట్ చేసేవి బాలీవుడ్ లో తీయగలరా? అనేంతగా వేవ్ క్రియేటైంది. అదే క్రమంలో షారూక్ ఖాన్ చెన్నై ఎక్స్ ప్రెస్ లాంటి మరో ప్రయోగాన్ని సౌత్ డైరెక్టర్ తో కలిసి చేస్తున్నారు. ఇంతలోనే సల్మాన్ భాయ్ కూడా అదే తరహాలో సౌత్ - నార్త్ క్రాస్ లవ్ స్టోరీతో సౌత్ - నార్త్ బాక్సాఫీసుల్ని జాయింట్ గా కొల్లగొట్టాలని గేమ్ ఛేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ఆ దిశగా ప్రయత్నాలు జోరందుకున్నాయి. ఇక మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్.. అక్షయ్ కుమార్ .. అజయ్ దేవగన్ కూడా ఇదే బాటను అనుసరించే వీలుందని భావిస్తున్నారు. ఒకసారి గతం పరిశీలిస్తే .. హిందీ స్టార్లకు తెలుగు సినిమా చుక్కానీ లాంటిదని అర్థమవుతుంది.

టాప్ టాలీవుడ్ రీమేక్స్ తోనే..

ఖాన్ ల త్రయమే కాదు ఎందరో బాలీవుడ్ స్టార్లు కేవలం టాలీవుడ్ సినిమాల రీమేకుల్లో నటించి వంద కోట్ల క్లబ్ హీరోలుగా వెలిగారు. ఇది నిజంగానే టాలీవుడ్ స్టామినాకి చిహ్నంగా నిలిచింది. సల్మాన్ ఖాన్ నుండి షాహిద్ కపూర్ వరకు సూపర్ హిట్ అయిన టాలీవుడ్ సినిమాలతోనే అరుదైన వంద కోట్ల క్లబ్ అందుకున్నారు. సౌత్ దర్శకులే సల్మాన్ - షాహిద్ లాంటి హీరోలకు అంతటి ఘనకీర్తిని ఆపాదించారు. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమాలన్నీ చాలా కాలంగా హిందీలో రీమేకవుతున్నాయి. పోకిరి- రెడీ- కిక్- స్టాలిన్ సహా తమిళ మలయాళ పరిశ్రమకు చెందిన అనేక ఇతర సినిమాలను తిరిగి నిర్మించిన తరువాత సల్మాన్ ఖాన్ విజయంతో మెరుస్తున్నాడు. తెలుగు హిట్ అర్జున్ రెడ్డి రీమేక్ తో షాహిద్ కపూర్ 100 కోట్ల క్లబ్ లోకి ప్రవేశించగలిగాడు. బాలీవుడ్ స్టార్లంతా ఇప్పుడు ఇటువైపే చూస్తున్నారు. బాలీవుడ్లో రీమేక్ చేయబోయే రాబోయే తెలుగు సినిమాల జాబితా చూస్తే షాహిద్ కపూర్ జెర్సీ రీమేక్ లో నటిస్తున్నారు. నాని పోషించిన పాత్రను షాహిద్ హిందీ రీమేక్ లో పోషిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి రీమేక్ కు కూడా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. పేద-అబ్బాయి.. ధనవంతురాలు ప్రేమ కథలో ట్విస్టులతో విలేజ్ నేపథ్యంలో ఆర్.ఎక్స్ 100 ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఈ మూవీని హిందీలో తడాప్ గా రీమేక్ చేసి రిలీజ్ చేయగా ఫర్వాలేదనిపించింది. మిలన్ లుథ్రియా దర్శకత్వంలో సాజిద్ నాడియాద్వాలా నిర్మించారు. ఈ చిత్రంలో అహన్ శెట్టి - తారా సుతారియా నాయకానాయికలుగా నటించారు. సునీల్ శెట్టి కుమారుడు అహన్ ఈ రీమేక్ తోనే బాలీవుడ్ లో అరంగేట్రం చేసాడు. విశ్వక్ సేన్ నటించిన హిట్ చిత్రాన్ని హిందీలో రీమేక్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకుడు సైలేష్ కోలను హిందీలోకి రీమేక్ చేస్తుండగా.. దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రాజ్ కుమార్ రావు కథానాయకుడిగా నటిస్తున్నారు. అలాగే కరణ్ జోహార్ డియర్ కామ్రేడ్ రీమేక్ హక్కులను పొందారు. హిందీలో రీమేక్ క్యూలో ఉన్నవాటిలో బ్రోచేవారెవరురా- నిను వేదాని నీడను నేను కూడా ఉన్నాయి. సల్మాన్ .. అమీర్ .. షాహిద్ తరహాలోనే మునుముందు వంద కోట్ల క్లబ్ మన సినిమాల వల్లనే అందుకునే నవతరం హీరోలు ఎవరు? అన్నది కాస్త వేచి చూడాలి.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989